జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | మంగళవారం 26 ఆగస్టు 2025 | సంపుటి : 15 | సంచిక : 263 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com






# ఐఐటీ, నిట్, నీట్‌లో ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ విద్యార్థులు

- ఏపీ నుంచి 55 మంది ఎంపిక
- విద్యార్థులను అభినందించిన సీఎం చంద్రబాబు
- సీట్లు పొందిన ఒక్కో విద్యార్థికి ప్రోత్సాహకంగా రూ.లక్ష

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో చదివి ఈ ఏడాది ఐఐటీ, నిట్, నీట్‌లో విజయం సాధించిన విద్యార్థులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందించారు. ఐఐటీ, నిట్, నీట్‌లో సీట్లు సాధించిన 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహానికి కతజ్ఞతలు తెలిపారు. తమ సంతోషాన్ని ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన ముఖ్యమంత్రి... మరింతగా కష్టపడి ఉన్నత చదువుల్లోనూ ప్రతిభ చూపాలని సూచించారు. భవిష్యత్‌ను - మిగతా3లో


## ఉచిత బస్సులకు త్వరలో
# లైవ్ ట్రాకింగ్



- పైలెట్ ప్రాజెక్టుగా మూడు రోజుల్లో గుంటూరు డిపోలో లైవ్ ట్రాకింగ్ అమలు
- స్త్రీ శక్తి బస్సులకు రెండు వైపులా బోర్డులు ఏర్పాటు చేయాలి
- ఆర్టీసీపై సమీక్షలో సీఎం చంద్రబాబు

**అమరావతి**

ఉచిత బస్సులకు త్వరలో లైవ్ ట్రాకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకరావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఆర్టీసీపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. స్త్రీ శక్తి పథకం అమలు ఎలా జరుగుతుందని ఆర్టీసీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆక్యుపెన్సీ రేషియో ఎంత మేర పెరిగిందని ఆరా తీశారు. స్త్రీ శక్తి బస్సుల్లో సీట్ల కోసం పోటీ పడే క్రమంలో ఏమైనా ఇబ్బందులు ఎదురువుతున్నాయా..? అని ముఖ్యమంత్రి అడిగారు. - మిగతా3లో




## పీఎం మోదీ డిగ్రీ వివరాలు బహిర్గతం చేయాల్సిన అవసరం లేదు

- ఢిల్లీ హైకోర్టు
- ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్హతలపై గత కొన్ని సంవత్సరాలుగా వివాదం కొనసాగుతోంది.
- అయితే ఆదేశాలను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించింది ఢిల్లీ యూనివర్సిటీ.
- మోదీ డిగ్రీ వివరాలను కోర్టుకు అందించేందుకు యూనివర్సిటీ సిద్ధంగా ఉన్నా, అవి అపరిచితులతో పంచుకోవడం గోప్యత ఉల్లంఘన అవుతుందని ఢిల్లీ యూనివర్శిటీ తరపున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా

# ఎరువుల కొరత రానీయం

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ



**అమరావతి**

రాష్ట్రంలో రైతన్నలకు ఎరువుల కొరత నానీయం అని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. 2025 ఖరీఫ్ కోసం 31.15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల అంచనా వేశాం, ఇప్పటివరకు 21.34 లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేశామని తెలిపారు. ఎరువుల కొరత రాకుండా 1.10 లక్షల మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ సిద్ధం. గోదావరి వరదలతో సమస్యలు తలెత్తినా, ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంది. ఆగస్టు నెలలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 0.75 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి - మిగతా3లో




## ఇవేం దిక్కుమాలిన జోకులు

- బహిరంగ క్షమాపణలు చెప్పండి!
- సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై బహిరంగ క్షమాపణలు చెప్పాలి
- వారికి జరిమానాలు కూడా విధించాలని కోర్టు ఆదేశం
- కమెడియన్లకు సుప్రీం కోర్టు ఆదేశం

# హంద్రీ నీవా ద్వారా కుప్పంకు చేరిన 'కృష్ణమ్మ'


- ఏపీలో 80 శాతం పైగా నిండిన రిజర్వాయర్లు!
- హంద్రీనీవా ద్వారా సీమ జిల్లాల ప్రాజెక్టులకు సమృద్ధిగా నీళ్లు
- కృష్ణా, గోదావరి, పెన్నా, వంశధార నదుల ద్వారా ఇప్పటికి 310 టీఎంసీల వినియోగం



**అమరావతి**

హంద్రీ నీవా కాలువ ద్వారా కృష్ణా నీళ్లు కుప్పంకు చేరుకున్నాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సమర్థ నీటి నిర్వహణ సత్ఫలితాలను ఇస్తోంది. నీటి నిర్వహణపై సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ఇరిగేషన్ అధికారులకు ఇదే విషయంపై చంద్రబాబు దిశా నిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రతీ వర్షపు చుక్కనూ ఒడిసి పట్టాలన్న లక్ష్యం మేరకు ఓవైపు రిజర్వాయర్లను నింపుతూనే మరోవైపు అన్ని నదీ బేసిన్ల ఆయకట్టుకు నీరిచ్చేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. దానికి అనుగుణంగా ఈసారి కష్ణా, గోదావరి, వంశధార, పెన్నా నదీ బేసిన్లలో అన్ని రిజర్వాయర్లలోనూ కలిపి ప్రస్తుతం 80 శాతం మేర నీటి నిల్వలు ఉన్నాయి. కష్ణా నదిపై ప్రధాన ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జున సాగర్, పులి చింతల ప్రాజెక్టులు గత నెలలోనే నిండాయి. పైనుంచి నిరంతర వరద ప్రవాహాలు కొనసాగుతుండడంతో వచ్చిన నీటిని వచ్చినట్లు కిందికి పంపుతున్నారు. ఇదే సమయంలో - మిగతా3లో

# ప్రధాని జైలుకెళ్లినా.. రాజీనామా చేయాల్సిందే



- 'రాజ్యాంగ సవరణ'పై విపక్షాలకు అమిత్ షా కౌంటర్
- వాదోపవాదాల్లేకుంటే చట్టసభలు జీవంలేని రాతి భవనాలే
- నైతికత గురించి నాకు చెప్పొద్దు..
- "విపక్షాలు ఇప్పటికీ కూడా జైలుకు వెళ్తే సులభంగా ప్రభుత్వాలు ఏర్పాటుచేయగలమని అనుకుంటున్నారు.
- ధన్‌ఖడ్ రాజీనామా.. ఎక్కువగా లాగొద్దు




## 3,4 తేదీల్లో జీఎస్టీ కౌన్సిల్ సమావేశాలు

- కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న ST సంస్కరణలపై చర్చ
- మార్పులు, సామాన్య ప్రజలకు లభించే ఉపశమనం కాకుండా, కౌన్సిల్ ప్రభుత్వం ప్రతిపాదించిన 2-రేట్ ఊూ నిర్మాణంపై కూడా

# అమెరికా 50 శాతం సుంకాలు...
# పీఎంవోలో కీలక సమావేశం

**న్యూఢిల్లీ :** భారతదేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికా సుంకాలను రెట్టింపు చేసింది. ఈ నూతన సుంకాలు ఈ బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఎగుమతిదారులకు అండగా నిలిచేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయంపై చర్చించేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) మంగళవారం, అంటే ఆగస్టు 26న, ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది.అమెరికా మార్కెట్లోకి వెళ్లే భారతీయ వస్తువులపై ప్రస్తుతం ఉన్న 25 శాతం సుంకాన్ని 50 శాతానికి పెంచుతున్నట్లు వాషింగ్టన్ ప్రకటించింది. ఇదివరకే ఉన్న సుంకాలను భరించలేక, లాభాలు తగ్గిపోయి అంతర్జాతీయ మార్కెట్లో పోటీపడలేకపోతున్నామని ఎగుమతిదారులు వాణిజ్య మంత్రిత్వ శాఖకు విన్నవించారు. ఇప్పుడు ఈ భారం రెట్టింపు కావడంతో వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి



ముఖ్య కార్యదర్శి అధ్యక్షత వహించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి.ఎగుమతిదారులకు ఊరట కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఈ సమావేశంలో చర్చిస్తారు. కరోనా సమయంలో ప్రవేశపెట్టిన ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ తరహాలో ఒక పథకాన్ని తీసుకురావాలని ఎగుమతిదారులు కోరుతున్నారు. అయితే, అందరికీ ఒకే తరహా సాయం అందించడం కంటే, తీవ్రంగా నష్టపోతున్న కొన్ని ప్రత్యేక రంగాలను గుర్తించి వాటికి నేరుగా సాయం చేయడమే మేలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. క్లస్టర్ల వారీగా వర్కింగ్ క్యాపిటల్ ఫండ్స్ ఏర్పాటు చేసే ఆలోచన కూడా పరిశీలనలో ఉంది."చిన్న సంస్థలకు ఆస్తుల హామీతో కూడిన రుణ సదుపాయాలు కల్పిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని మైక్రో పరిశ్రమల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు" అని ఓ అధికారి తెలిపారు. విదేశీ మార్కెట్లలో వచ్చే మార్పుల వల్ల ఎక్కువగా నష్టపోయే చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఆదుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. మంగళవారం జరగనున్న సమావేశంలో భారత ప్రభుత్వం తీసుకోబోయే సహాయక చర్యలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.


CORRIGENDUM TO THE PUBLIC ANNOUNCEMENT, DETAILED PUBLIC STATEMENT AND DRAFT LETTER OF OFFER FOR THE ATTENTION OF THE PUBLIC SHAREHOLDERS OF

## VILIN BIO MED LIMITED

(CIN: L24230TG2005PLC046689)

Having registered office at Plot No. 43, H. No. 8020269/S/43, 2nd Floor, Sagar Co-op Housing Society Ltd., Road No.2, Banjara Hills, Khairtabad, Hyderabad, Telangana, India, 500034.
e-mail ID: cs@vilinbiomed.co.in; Tel: 040- 79618843 Website: www.vilinbiomed.co.in

**OPEN OFFER FOR ACQUISITION OF UP TO 36,27,000 (THIRTY-SIX LAKHS TWENTY-SEVEN THOUSAND ONLY) FULLY PAID-UP EQUITY SHARES OF FACE VALUE OF ₹10/- EACH ("EQUITY SHARES") REPRESENTING THE 26% OF THE VOTING SHARE CAPITAL OF VILIN BIO MED LIMITED ("TARGET COMPANY") FROM THE PUBLIC SHAREHOLDERS OF TARGET COMPANY AT A PRICE OF ₹23.40/- (RUPEES TWENTY PAISA FORTY ONLY) ('OFFER PRICE') PER FULLY PAID-UP EQUITY SHARE OF RS. 10 EACH, PAYABLE IN CASH, BY ALLU RAMA KRISHNA REDDY ("ACQUIRER-1"), VENNA PRAVALLIKA ("ACQUIRER-2"), JULAKANTI NAGA AVINASH REDDY ("ACQUIRER-3"), MADDULA JWALA VEERAVENKATA PANDURANGA PRANEETH ("ACQUIRER-4"), ADI MOHAN RAO ("ACQUIRER-5"), SHANKAR REDDY KATIREDDY ("ACQUIRER-6"), KUNDOOR KARUNAKAR REDDY ("ACQUIRER-7") AND SHAIK SHARAZ ("ACQUIRER-8") (HEREINAFTER COLLECTIVELY REFERRED TO AS 'ACQUIRERS') ALONG WITH RAMIZA SHAIK ('PAC 1'), SHARAF SHAIK ('PAC 2') HEREINAFTER COLLECTIVELY REFERRED TO AS 'PACS') PURSUANT TO AND IN COMPLIANCE WITH THE REQUIREMENTS OF THE SEBI (SAST) REGULATIONS (THE "OPEN OFFER" OR "OFFER").**

This corrigendum to the Public Announcement ("PA"), Detailed Public Statement ("DPS") and Draft Letter of Offer ("DLOF") ("Corrigendum") is being issued by AFCO Capital India Private Limited, the Manager to the Offer ("Manager to the Offer" or "Manager"), for and on behalf of the Acquirer to the Public Shareholders of the Target Company. This Corrigendum should be read in continuation of and in conjunction with (a) PA dated March 27, 2025; (b) the DPS dated April 04, 2025 that was published in (i) Financial Express (English) all over India; (ii) Jansatta (Hindi) all over India; (iii) Pratahkal (Marathi) in Maharashtra; and (iv) Pragyajyothi (Telugu) in Telangana State; (c) the Corrigendum to Public Announcement dated April 04, 2025; and (d) DLOF dated April 15, 2025. This Corrigendum is being published in all Newspapers in which the DPS was published.

Capitalised terms used but not defined in this Corrigendum shall have the meanings assigned to such terms in the DPS, the DLOF and the Letter of Offer dated August 18, 2025 ("LOF"), as the context may require. The Public Shareholders of the Target Company are requested to note the following developments/amendments and revisions with respect to PA, DPS and DLOF. The LOF has been suitably updated for the changes and comments issued by SEBI in accordance with SEBI (SAST) Regulations.

Public shareholders are requested to note the following material update/addition to the DLOF, in relation to the open offer.

1. **The revised schedule of activities is as under:**

| Tentative Activity Schedule | Day and Date* | REVISED Day and Date (1) |
|---|---|---|
| Issue Date of the Public Announcement | Thursday, March 27, 2025 | Thursday, March 27, 2025 |
| Publication date of the Detailed Public Statement in the Newspapers | Friday, April 04, 2025 | Friday, April 04, 2025 |
| Last date for filing the Draft Letter of Offer with SEBI | Tuesday, April 15, 2025 | Tuesday, April 15, 2025 |
| Last date for Competing Offer(s) (2) | Wednesday, April 30, 2025 | Wednesday, April 30, 2025 |
| Last date for receipt of comments from SEBI on the Draft Letter of Offer | Thursday, May 08, 2025 | Tuesday, August 12, 2025 (3) |
| Identified Date (4) | Tuesday, May 13, 2025 | Thursday, August 14, 2025 |
| Last date for dispatch of the Letter of Offer to the Public Shareholders of the Target Company whose names appear on the register of members on the Identified Date | Tuesday, May 20, 2025 | Friday, August 22, 2025 |
| Last date for publication of the recommendations of the committee of the Independent Directors of the Target Company to the Public Shareholders for this Offer in the Newspapers | Friday, May 23, 2025 | Thursday, August 28, 2025 |
| Last date for upward revision of the Offer Price and/or the Offer Size | Monday, May 26, 2025 | Friday, August 28, 2025 |
| Last date of publication of opening of Offer public announcement in the Newspapers | Monday, May 26, 2025 | Friday, August 28, 2025 |
| Date of commencement of Tendering Period | Tuesday, May 27, 2025 | Monday, September 01, 2025 |
| Date of closing of Tendering Period | Tuesday, June 10, 2025 | Monday, September 15, 2025 |
| Last date for publication of post-offer public announcement in the newspapers in which this DPS has been published | Tuesday, June 17, 2025 | Monday, September 22, 2025 |
| Last date of communicating the rejection/ acceptance and completion of payment of consideration or refund of Equity Shares to the Public Shareholders | Tuesday, June 24, 2025 | Monday, September 29, 2025 |
| Last date for filing the post Offer report with SEBI | Tuesday, July 01, 2025 | Tuesday, October 07, 2025 |

**Notes:**

1. To clarify, the actions set out above may be completed prior to their corresponding dates subject to compliance with the SEBI (SAST) Regulations.
2. There had been no competing offer to the Acquirer's offer.
3. Actual date of receipt of SEBI's final observations.
4. Identified Date is only for the purpose of determining the Public shareholders of the Target Company as on such date to whom the Letter of Offer would be sent in accordance with the SEBI (SAST) Regulations. It is clarified that all the shareholders holding Equity Shares of the Target Company (registered or unregistered) (except the Acquirers, PACs, and any person deemed to be acting in concert with them) are eligible to participate in this Offer at any time before the closure of this Offer.

2. Offer Price: The Open Offer is made at a price of ₹ 23.40 (Rupees Twenty Three and paisa Forty only) per Offer Share ("Offer Price"). The Equity Shares of the Target Company are frequently traded within the meaning of Regulation 2(1)(j) of the SEBI (SAST) Regulations, 2011. However, the Company's shares are currently under the Additional Surveillance Indicator (ASI), with the status of "SME scrip is not regularly traded," as indicated on the NSE website, due to irregular trading activity. The Offer Price shall be paid in cash, subject to the terms and conditions specified in the PA, the DPS and the Letter of Offer.
3. There has been no upward revision of the Offer Price since the issue of the DPS.
4. The date of the tendering period, i.e. Offer Opening Date and Offer Closing Date, was updated as per revised schedule on pages 4, 12, 13 and 55 of DLOF.
5. The date of the Letter of Offer has been incorporated on page 11 of the DLOF.
6. The definition of Maximum Sale Consideration for the Offer, Registrar to the Offer, Underlying Transaction has been updated on page no. 11, 12 and 13 respectively of the DLOF.
7. The buying broker has been changed from Stockholding Services Limited to Tradewell Securities Limited, and the details have been updated on pages 10, 40, 41 & 44 of the DLOF
8. The following paras have been inserted/updated in Section 3 - Details of the Open offer of the DLOF:
   [please note the page numbers indicated in this corrigendum are as per the Draft Letter of Offer ("DLoF"), and may differ from the pagination in the final Letter of Offer ("LoF")]

a. **Para 3.1 on page 14:**

3.1 **Background of the Offer**

This Open offer is being made pursuant to the execution of a Share Purchase Agreement ("SPA") dated March 27, 2025, entered into between the Acquirers and the existing Promoters/Promoter Group shareholders ('Sellers') of Vilin Bio Med Limited ("Target Company" or "TC"). As per the SPA, the Acquirers have agreed to acquire 84,57,200 fully paid-up equity shares ('sale shares') of the Target Company from the Sellers, constituting 60.63% of the voting share capital of the Target Company, at a price of ₹20.30 (Rupees Twenty and Thirty Paise only) per equity share aggregating to a total consideration of ₹17,16,81,160 (Rupees Seventeen Crores Sixteen Lakhs Eighty-One Thousand One Hundred and Sixty only).

b. **Para 3.1.1 on page 14:**

3.1.1 This acquisition is being undertaken by the Acquirers in compliance with Regulation 3(1) and Regulation 4 of the SEBI (Substantial Acquisition of Shares and Takeovers) Regulations, 2011 ("SEBI SAST Regulations"), which obligates the Acquirers to make an open offer to acquire equity shares of the Target Company from its public shareholders.

c. **Para 3.1.4 and paras from 3.1.4.1 to 3.1.4.8 on page 14:**

**3.1.4 The salient features of the SPA are as follows:**

3.1.4.1 The SPA was executed on March 27, 2025, between the Acquirers and the existing Promoter ('Sellers') of the Target Company. )

3.1.4.2 Under SPA, the Acquirers have agreed to acquire 84,57,200 equity shares representing 60.63% of the Target Company's voting share capital.

3.1.4.3 The negotiated consideration for the Sale Shares is ₹20.30 per share, amounting to a total of ₹17.61 crores approximately.

3.1.4.4 The transaction shall be consummated off-market, subject to completion of the Open Offer formalities.

3.1.4.5 The Sale Shares shall be held in a Share Escrow Demat Account, and the consideration shall be deposited into a Cash Escrow Account until the Open Offer process is complete.

3.1.4.6 Post Open Offer, the Sale Shares will be transferred to the Acquirers and the Escrow funds will be released to the Sellers in accordance with the terms of the SPA and the SEBI (SAST) Regulations.

3.1.4.7 Obligations of the Sellers under the SPA:

**The Sellers have warranted that:**

a. They hold clear, marketable title to the Sale Shares.
b. The Sale Shares are free from any encumbrance or third-party claims.
c. The Sale Shares shall be held in a Share Escrow Demat Account until the Open Offer process is complete.
d. All regulatory approvals required for transfer have been or shall be obtained.
e. The Sellers shall not transfer, pledge, or otherwise encumber the Sale Shares from the Effective Date until completion of the transaction as per SEBI (SAST) Regulations.
f. The Sellers shall provide all cooperation and necessary documentation required by the Acquirers and the Manager to the Offer (Merchant Banker) for filing and completing the Open Offer process under SEBI SAST Regulations.

**3.1.4.8 Obligations of the Acquirers under the SPA:**

**The Acquirers shall:**

a. Deposit the total consideration amount into the Cash Escrow Account within the stipulated timeline.
b. Make the Public Announcement and file the Draft Letter of Offer / letter of Offer in accordance with the SEBI SAST Regulations.
c. Complete the acquisition of Sale Shares from the Sellers post successful closure of the Open Offer and payment of consideration to public shareholders.
d. The Acquirers shall ensure compliance with all applicable SEBI regulations and other relevant laws in relation to the transaction and the Open Offer.

e. **Para 3.1.6 on page 15:**

3.1.6 **"Persons Acting in Concert (PACs)"**

a. Ms. Ramiza Shaik ('PAC-1') and Mr. Shaik Sharaf ('PAC-2') are classified as Persons Acting in Concert (PACs) with Acquirer-8 for the purposes of this Open Offer. Although PAC-1 and PAC-2 are not parties to the Share Purchase Agreement dated 27th March 2025, they are immediate family members of Acquirer-8 (his wife and son, respectively) and are existing shareholders of the Target Company. Accordingly, they fall within the definition of PACs due to their relationship and coordinated investment intent with Acquirer-8.

**The details of PAC-1 and PAC-2 are as follows:**

| S. No. | Name | Shares Purchased | Shareholding % | Date of Acquisition |
|---|---|---|---|---|
| 1. | Ms. Ramiza Shaik | 8,000 | 0.058 | 26-09-2024 |
| | | 4,000 | 0.029 | 27-09-2024 |
| | | 4,000 | 0.029 | 03-10-2024 |
| | | 4,000 | 0.029 | 18-03-2025 |
| | | 4,000 | 0.029 | 27-03-2025 |
| | Total | 24000 | 0.17 | |
| 2. | Mr. Shaik Sharaf | 4,000 | 0.029 | 27-03-2025 |

b. PAC-1 and PAC-2 are not related to any of the existing promoters or directors of the Target Company.

c. PAC-1 and PAC-2 are classified under the category of Promoter Group of the Target Company, as they fall within the definition of "immediate relatives" as provided under Regulation 2(1)(pp) of the SEBI (SAST) Regulations, 2011.

f. Sub-para (c) in para 3.1.8 on page 17:

d. There are no ongoing civil, criminal, SEBI-related litigations, or regulatory proceedings involving them, either in their personal capacity or in their capacity as promoters of the Target Company.

g. Sub-para (a) and (b) in para 3.2.4 on page 18:

a. Mr. Sharaf Shaik acquired 4,000 equity shares of the Target Company on March 27, 2025, at a price of ₹17.15 per share.

b. Further, Ms. Ramiza Shaik has also acquired 24,000 equity shares of the Target Company on various dates and at different prices, as detailed below:

| Acquisition Date | Shares Acquired | Acquisition Price | % of shares purchased |
|---|---|---|---|
| 26-09-2024 | 4,000 | 19.65 | 0.029 |
| 26-09-2024 | 4,000 | 19.7 | 0.029 |
| 27-09-2024 | 4,000 | 19.4 | 0.029 |
| 03-10-2024 | 4,000 | 20.15 | 0.029 |
| 18-03-2025 | 4,000 | 18.25 | 0.029 |
| 27-03-2025 | 4,000 | 17 | 0.029 |
| **Total** | **24000** | | **0.17** |

Details of equity shares acquired by Mr. Sharaf Shaik and Ms. Ramiza Shaik during the 52 weeks preceding the date of the Public Announcement are as follows:

| Name of Acquirer | Acquisition Date | Shares Acquired | Acquisition Price | % of shares purchased |
|---|---|---|---|---|
| Mr. Adi Mohan Rao | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 22.90 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.35 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.35 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.30 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.10 | 0.028674 |
| | 16/10/2024 | 4,000 | 23.40 | 0.028674 |
| Mr. Sharaz Shaik | 27/08/2024 | 4,000 | 19.55 | 0.028674 |
| | 29/08/2024 | 4,000 | 18.55 | 0.028674 |
| | 30/08/2024 | 4,000 | 19.50 | 0.028674 |
| | 09/09/2024 | 4,000 | 18.05 | 0.028674 |

h. **Para 3.2.19 on page 20:**

3.2.19 Upon completion of the Transactions, if the public shareholding of the Target Company falls below the minimum level of public shareholding as required to be maintained by the Target Company as per the SCRR and the SEBI (LODR) Regulations, the Acquirers undertakes to take necessary steps to facilitate the compliance by the Target Company with the relevant provisions prescribed under the SCRR as per the requirements of Regulation 7 (4) of the SEBI (SAST) Regulations and/or the SEBI (LODR) Regulations, within the time period stated therein, i.e., to bring down the non-public shareholding to 75.00% within 12 months from the date of such fall in the public shareholding to below 25.00%, through permitted routes and/or any other such routes as may be approved by SEBI from time to time. Any failure to do so could have an adverse effect on the price of the Equity Shares.

i. Sub-para (d) of para 4.1.1, UDIN No. 25271992BMODBM3412 on page 21 is added.

j. Sub-paragraph (c) of paragraph 4.1.2 (UDIN No. 25271992BMODBM2220) on page 22, and the words "and unlisted" in sub-paragraph (d) of paragraph 4.1.2 on page 24, have been added.

k. Sub-paragraph (d) of paragraph 4.1.3 (UDIN No. 25201522BMHVTF8873) on page 22, and the words "and unlisted" in sub-paragraph (f) of paragraph 4.1.3 on page 22, have been added.

l. Sub-para (d) of para 4.1.4, UDIN No. 25271992BMODBO9677 on page 23 is added.

m. Sub-paragraph (c) of paragraph 4.1.5 (UDIN No. 25237940BMHXKR4195) on page 24, and the words "and unlisted" in sub-paragraph (e) of paragraph 4.1.5 on page 24, have been added.

n. Sub-para (c) of para 4.1.6, UDIN No. 25233581BMISRB2248 on page 24 is added.

o. Sub-para (c) of para 4.1.7, UDIN No. 25271992BMODBK5026 on page 25 is added

p. Sub-paragraph (d) of paragraph 4.1.8 (UDIN No. 25201522BMHVTE5468) on page 26, and the words "and unlisted" in sub-paragraph (f) of paragraph 4.1.8 on page 27, have been added.

q. Sub-paragraph (d) of paragraph 4.2.1, words "and unlisted" have been added.

r. Sub-paragraph (d) of paragraph 4.2.2, words "and unlisted" have been added.

s. Para 4.3.15 & 4.3.16 on page 29:

4.3.15 There are no ongoing civil, criminal, or regulatory proceedings involving them as of the date.

4.3.16 The open offer is subject to SEBI and other statutory approvals as applicable under any law for the time being in force.

t. Para 5.9, date August 14, 2025 have been updated on page 30.

u. Para 5.10, Quarter ended date June 30, 2025 have been updated on page 30.

v. Para 5.13, notes are added on page 31:
**Note:** On 06/05/2025, Punjab National Bank issued a No Dues Certificate confirming that the Company does not owe any dues to the Bank in respect of the accounts that were previously classified as Non-Performing Assets.

w. Para 5.17 on pages 31 and 32, designation of Viswa Prasad Sadhanala and Prasanna Lakshmi Venna has been updated as on the date of filing LOF.

x. Para 5.20 on pages 32 and 33 has been updated to include audited financial details for the year ended 2025.

y. Para 5.22 on pages 33 and 34: Updated the table w.r.t Pre and Post Offer Shareholding Pattern of the Target Company.

z. Section 11 - Documents for Inspection on page 56 - additional email id afcocapital.india@gmail.com is mentioned and Letter No. and the date of SEBI Observation has been incorporated on page 56.

**OTHER INFORMATION**

1. Except as detailed in this Corrigendum, all other terms, conditions and contents of the Open Offer and the DPS remain unchanged. The aforementioned developments/ amendments have been incorporated in the DLOF/ LOF.
2. The Acquirer accepts full responsibility for the information contained in this Corrigendum (other than such information which has been obtained from the public sources or provided or relating to and confirmed by the Target Company), and also for the obligations of the Acquirer as laid down in the SEBI (SAST) Regulations and subsequent amendments made thereof and undertakes to comply and full the same.
3. This Corrigendum will also be available on the website of SEBI at www.sebi.gov.in.

**ISSUED ON BEHALF OF THE ACQUIRERS BY THE MANAGER TO THE OFFER**

AFCO GROUP


**AFCO CAPITAL INDIA PRIVATE LIMITED**
604-605, Cosmos Plaza, J.P Road, Near D.N Nagar Metro Station, Andheri (West), Mumbai-400053
**Tel:** 022-26378100
**Fax:** +91 22 2282 6580
**Contact Person:** Mr. Atul B Oza / Nikita Bansal
**E-mail:** capital@afcogroup.in and afcocapital.india@gmail.com
**Website:** www.afcogroup.in
**SEBI Registration Number:** INM000012555


## ఇవేం దిక్కుమాలిన జోకులు



**న్యూఢిల్లీ :** సుప్రీం కోర్టు, వికలాంగులను లక్ష్యంగా చేసుకుని సున్నితత్వం లేని జోకులు వేసిన హాస్యనటులను తీవ్రంగా మందలించింది. ఎస్ఎంఏ క్యూర్ ఫౌండేషన్ పిటిషన్‌పై విచారణ జరిపిన కోర్టు, హాస్యనటులు సోషల్ మీడియాలో బహిరంగ క్షమాపణలు చెప్పాలని, జరిమానా విధించే అవకాశం కూడా ఉందని ఆదేశించింది.వికలాంగులను లక్ష్యంగా చేసుకుని "సున్నితత్వం లేని జోకులు" వేస్తూ హాస్యం చేసినందుకు సోమవారం సుప్రీంకోర్టు హాస్యనటులపై తీవ్రంగా మండిపడింది. వారి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై బహిరంగ క్షమాపణలు చెప్పాలని, వారికి జరిమానాలు కూడా విధించాలని కోర్టు ఆదేశించింది. వికలాంగుల హక్కుల సంస్థ అయిన ఎస్ఎంఏ క్యూర్ ఫౌండేషన్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సూర్య కాంత్, జోయ్‌మల్య బాగ్చిల ధర్మాసనం విచారిస్తూ ఈ ఈ ఆదేశాలు ఇచ్చారు. హాస్యనటులు సమయ్ రైనా, విపున్ గోయల్, బల్రాజ్ పరంజీత్ సింగ్ ఘాయ్, సోనాలి ఠక్కర్, నిశాంత్ జగదీష్ తన్వర్ తమ స్టాండ్-అప్ కంటెంట్‌లో వికలాంగులను ఎగతాళి చేశారని పిటిషన్‌లో ఆరోపించారు."మీరు కోర్టు ముందు క్షమాపణలు చెప్పారు, మీ సోషల్ మీడియా ముందు కూడా అదే చెప్పండి" అని న్యాయమూర్తులు సూర్యకాంత్, జోయ్‌మల్య బాగ్చిలతో కూడిన ధర్మాసనం హాస్యనటులను ఆదేశించింది. జరిమానా లేదా ఖర్చుల ప్రశ్నను తరువాత నిర్ణయిస్తామని ధర్మాసనం తెలిపింది. జీవితంలో హాస్యం ఒక ముఖ్యమైన భాగమే అయినప్పటికీ, ఇతరులతో నవ్వడానికి, వారిని చూసి నవ్వడానికి మధ్య స్పష్టమైన రేఖ ఉందని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చి నొక్కి చెప్పారు, అది అణగారిన వర్గాలను లక్ష్యంగా చేసుకున్నప్పుడు సహించలేమంటూ మండిపడ్డారు. నేడు చాలా మంది ప్రభావశీలులు ప్రసంగాన్ని "వాణిజ్యీకరించడం" చేస్తున్నారని, దానిని వినోదం కోసం మాత్రమే కాకుండా లాభం కోసం కూడా ఉపయోగిస్తున్నారని ఆయన అన్నారు.

## 3,4 తేదీల్లో జీఎస్టీ కౌన్సిల్ సమావేశాలు




**న్యూఢిల్లీ :** జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశం సెప్టెంబర్ 3, 4 తేదీలలో న్యూఢిల్లీలో జరగనుంది. ఇందులో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న జీఎస్టీ సంస్కరణలపై చర్చించనున్నారు. జీఎస్టీ 2.0 పన్ను రేట్లలో పెద్ద మార్పులను కలిగి ఉంది. జీఎస్టీ నిర్మాణంలో చేసిన మార్పులు, సామాన్య ప్రజలకు లభించే ఉపశమనం కాకుండా, కౌన్సిల్ ప్రభుత్వం ప్రతిపాదించిన 2-రేట్ జీఎస్టీ నిర్మాణంపై కూడా ఆలోచిస్తుంది.జీఎస్టీ సంస్కరణల కింద 12 శాతం, 28 శాతం స్లాబ్‌లను 5 శాతం, 18 శాతం స్లాబ్‌లలో చేర్చాలనే ప్రతిపాదనను జీవోఎం గురువారం ఆమోదించింది. ఇప్పుడు దీనిపై కౌన్సిల్ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోనున్నారు. మద్యం, జూదం, పొగాకు వంటి వస్తువులపై 40 శాతం జీఎస్టీ విధించాలని కూడా ప్రభుత్వం ప్రతిపాదించింది.ప్రధాని నరేంద్ర మోదీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ జీఎస్టీ రేట్లను తగ్గించే హామీ ఇచ్చారు. ఈ దీపావళి నాటికి దేశంలోని సామాన్య పౌరులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం వస్తువులు, సేవల పన్ను సవరించిన వ్యవస్థలో కేవలం రెండు పన్ను రేట్లను ప్రతిపాదించింది - 5 శాతం, 18 శాతం. దీనితో పాటు, 12 శాతం, 28 శాతం పన్ను స్లాబ్ రద్దు చేస్తారుప్రస్తుతం 0 శాతం, 5 శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతం కలిగిన నాలుగు స్లాబ్‌లు ఉన్నాయి, వీటిని తగ్గించి కేవలం స్టాండర్డ్, మెరిట్ అనే రెండు స్లాబ్‌లు మాత్రమే ఉంచుతారు. దేశంలో ఉపాధి కల్పన రంగాన్ని ప్రోత్సహించడానికి, జీఎస్టీ పన్ను నిర్మాణంలో 5 శాతం కంటే తక్కువ ప్రత్యేక స్లాబ్ ఉంచుతారు. దీనితోపాటు, 40 శాతం స్లాబ్ కూడా ప్రతిపాదనలో ఉంది. ఇందులో ఐదు నుంచి ఏడు హానికరమైన వస్తువులు ఉంటాయి.ప్రతిపాదన ప్రకారం, 12 శాతం స్లాబ్‌లో చేర్చిన 99 శాతం వస్తువులు 5 శాతం స్లాబ్‌లోకి వస్తాయి. అదేవిధంగా, 28 శాతం స్లాబ్‌లో ఉన్న 90 శాతం వస్తువులు 18 శాతం స్లాబ్‌లోకి మారుస్తారు. చిన్న కార్లపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తారని భావిస్తున్నారు, దీనివల్ల వాటి ధరలు తగ్గుతాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ రెండు-రేట్ల జీఎస్టీ నిర్మాణ ప్రతిపాదనను జీఎస్టీ కౌన్సిల్ ఆమోదించిన తర్వాత, ఉప్పు, బుజియా, స్నాక్స్, నూడుల్స్, వెన్న, నెయ్యి వంటి సాధారణంగా ఉపయోగించే వస్తువుల ధరలు తగ్గుతాయి. ప్రభుత్వ వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం, "సామాన్య ప్రజలు వినియోగించే ఆహారం, విద్యకు సంబంధించిన అన్ని అవసరమైన రోజువారీ వినియోగ వస్తువులు సున్నా లేదా 5 శాతం జీఎస్టీ స్లాబ్‌లోకి వస్తాయి."

## పీఎం మోదీ డిగ్రీ వివరాలు
## బహిర్గతం చేయాల్సిన అవసరం లేదు




**న్యూఢిల్లీ:** ఎన్నో ఏళ్లుగా ప్రధాని నరేంద్ర మోదీ డిగ్రీ వివాదం అంశానికి సంబంధించి తనిఖీకి అనుమతిస్తూ కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) ఇచ్చిన ఆదేశాలను ఢిల్లీ హైకోర్టు నిలిపివేసింది. ప్రధాని మోదీ విద్యకు సంబంధించిన రికార్డులను బహిరంగ పర్చాల్సిన అవసరం లేదని కోర్టు స్పష్టం చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ విద్యార్హతలపై గత కొన్ని సంవత్సరాలుగా వివాదం కొనసాగుతోంది. 1978లో ఢిల్లీ యూనివర్సిటీ నుంచి నరేంద్ర మోదీ.. బీఏ డిగ్రీ పూర్తి చేశారని చెబుతున్న నేపథ్యంలో, ఆ డిగ్రీ వివరాలను బహిర్గతం చేయాలన్న డిమాండ్ పెరిగింది. ఈ క్రమంలోనే 2016లో కేంద్ర సమాచార కమిషన్.. మోదీ డిగ్రీ రికార్డులను తనిఖీకి అనుమతిస్తూ ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆదేశాలను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించింది ఢిల్లీ యూనివర్సిటీ. ఈరోజు(సోమవారం, ఆగస్టు 25వ తేదీ) సీఐసీ ఆదేశాలను కొట్టేసింది. వ్యక్తిగత గోప్యత హక్కు అనేది తెలుసుకునే హక్కు కంటే మిన్న అని ఈ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు స్పష్టం చేసింది. యూనివర్సిటీ విద్యార్థుల రికార్డులు,.. ఆర్టీఐ చట్టం కింద బహిర్గతం చేయాల్సిన అవసరం లేదని తేల్చింది. మోదీ డిగ్రీ వివరాలను కోర్టుకు అందించేందుకు యూనివర్సిటీ సిద్ధంగా ఉన్నా, అవి అపరిచితులతో పంచుకోవడం గోప్యత ఉల్లంఘన అవుతుందని ఢిల్లీ యూనివర్సిటీ తరఫున వాదించిన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా అభిప్రాయపడ్డారు. దీంతో ఏకీభవించిన హైకోర్టు.. సీఐసీ ఆదేశాలను నిలిపివేస్తూ తీర్పునిచ్చింది. తాజా హైకోర్టు తీర్పుతో ఇప్పటి వరకూ మోదీ డిగ్రీ వివాదంపై జరుగుతున్న రాజకీయ వివాదానికి దాదాపు ముగింపు దొరికినట్లే కనబడుతోంది.

# ఉచిత బస్సులకు త్వరలో లైవ్ ట్రాకింగ్

-మొదటిపేజీ తరువాయి



స్త్రీ శక్తి పథకం అమలు చేసినప్పటి నుంచి ఆర్టీసీ బస్సుల్లో ఆక్యుపెన్సీ రేషియో పెరిగిందని అధికారులు చెప్పారు. గతంలో ఆక్యుపెన్సీ రేషియో 68 నుంచి 70 శాతంగా ఉండేదని.. ఇప్పుడు 60 డిపోల పరిధిలో తిరిగే బస్సుల్లో 100 శాతం ఆక్యుపెన్సీ రేషియో వస్తోందని.. అలాగే 13 జిల్లాల్లో 100 శాతం ఆక్యుపెన్సీ రేషియోతో బస్సులు తిరుగుతున్నాయని అధికారులు వివరించారు. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సందర్భంగా సీట్ల కోసం ఇబ్బందులు.. గందరగోళం వంటి సంఘటనలు తలెత్తడం లేదని అధికారులు ముఖ్యమంత్రి దష్టికి తెచ్చారు. అంతే కాకుండా.. ఉచిత బస్సు వెసులుబాటును మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారని... అవసరమైన మేరకే ప్రయాణాలు చేస్తున్నారని ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ..”ఏపీ మహిళల్లో చైతన్యం ఎక్కువగా ఉంటుంది. ప్రభుత్వం ఎలాంటి పథకాలను తెచ్చినా.. వాటిని సద్వినియోగం చేస్తారు. ప్రభుత్వం అందించే పథకాలను అందిపుచ్చుకుని అభివద్ధి చెందుతారు. అందుకే తాను ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పటి నుంచి మహిళలకు ప్రత్యేక పథకాలు ఇవ్వడానికి ఆసక్తి చూపిస్తా. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు ఆర్థిక స్వావలంభన కల్పిస్తే.. ఇప్పుడు స్త్రీ శక్తి ద్వారా వారికి ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించాం. ఒకప్పుడు బాలికా విద్యను ప్రోత్సహించేందుకు సైకిళ్లు ఇచ్చాం. ఇప్పుడు విద్యార్థినులు, మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణం కానుకగా ఇచ్చాం. దీని వల్ల బస్ పాసుల కోసం క్యూ లైన్లల్లో నిల్చొనే శ్రమ తప్పింది. ఆర్టీసీ బస్సుల్లో వెళ్తే భద్రత కూడా ఉంటుంది.” అని సీఎం చెప్పారు. స్త్రీ శక్తి పథకం కింద నడిపే బస్సులకు వెనుకా... ముందు భాగాన బోర్డులు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో మొత్తంగా 8,458 స్త్రీ శక్తి బస్సులకు బోర్డులు పెట్టాలని చెప్పారు. సీట్లకోసం పోటీ పడితే.. ఆర్టీసీ సిబ్బంది సంయమనంతో వ్యవహరించాలని సీఎం సూచించారు. ఇప్పటి వరకు ప్రయాణికులతో ఆర్టీసీ సిబ్బందికి ఎలాంటి ఘర్షణ వాతావరణం తలెత్తలేదని ఆర్టీసీ ఎండీ తెలిపారు. మహిళా ప్రయాణికుల సంఖ్య ఎంత మేరకు పెరిగిందని ముఖ్యమంత్రి ఆరా తీశారు. పథకం ప్రారంభానికి ముందు 40 శాతం మహిళలు ప్రయాణిస్తే.. 60 శాతం మంది పురుషులు ప్రయాణించే వారని.. ఇప్పుడు 65 శాతం మేర మహిళలు ప్రయాణిస్తుంటే.. 35 శాతం మేర పురుషులు ప్రయాణిస్తున్నారని అధికారులు వివరించారు. అలాగే స్త్రీ బస్సుల లైవ్ ట్రాకింగ్ విధానం ఎప్పటి నుంచి అమల్లోకి తెస్తున్నారని ముఖ్యమంత్రి ఆరా తీశారు. రెండు, మూడు రోజుల్లో గుంటూరు డిపోలో స్త్రీ శక్తి బస్సుల లైవ్ ట్రాకింగ్ విధానాన్ని పైలెట్ ప్రాజెక్టుగా చేపడతామని... ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి బస్సులకు లైవ్ ట్రాకింగ్ విధానాన్ని ప్రవేశపెడతామని అధికారులు చెప్పారు. లైవ్ ట్రాకింగ్ విధానం అమల్లోకి వస్తే.. బస్సుల వేళలు తెలుసుకుని.. ఆ మేరకు తమ ప్రయాణ సమయాలను మహిళలు ఫిక్స్ చేసుకుంటారని ముఖ్యమంత్రి చెప్పారు. ఆర్టీసీ ఎండీ సీహెచ్ ద్వారకా తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటీ, నిట్, నీట్‌లో ఎస్సీ, ఎస్టీ రెసిడెన్షియల్ విద్యార్థులు

-మొదటిపేజీ తరువాయి

ఉజ్వలంగా తీర్చిదిద్దుకోవడంతో పాటు... రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులను అత్యుత్తమంగా తీర్చిదిద్దేలా సాంఘిక సంక్షేమ విద్యాసంస్థలు రూపుదిద్దుకోవాలి. రాష్ట్రంలోని విద్యార్థుల్లో ప్రతిభకు కొదవలేదు. వారికి సరైన వసతులు, ప్రోత్సాహం అందిస్తే ప్రపంచంలో అందరితో పోటీ పడే సత్తా ఉంది. ఇందుకు 55 మంది విద్యార్థులే నిదర్శనం. సాంఘిక సంక్షేమ విద్యాసంస్థల నుంచి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ఎంపికయ్యే విద్యార్థుల సంఖ్య వచ్చే ఏడాదికి నాలుగు రెట్లు పెరగాలి. ఇప్పుడు ర్యాంకులు సాధించిన విద్యార్థులు తాము చదువుకున్న పూర్వ విద్యాసంస్థకు వెళ్లి అక్కడ విద్యార్థుల్లో స్ఫూర్తి నింపాలి.’ అని ముఖ్యమంత్రి విద్యార్థులతో అన్నారు. కర్నూలు జిల్లా చిన్నటేకూరు, ఎన్టీఆర్ జిల్లా కుంటముక్కల, గుంటూరు జిల్లా అడవి తక్కెళ్లపాడులోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఐఐటీ%-%నీట్ సెంటర్లలో వీరంతా కోచింగ్ తీసుకుని ర్యాంకులు సాధించారు. ఈ సెంటర్లలో జేఈఈ మెయిన్ అండ్ అడ్వాన్స్‌డ్‌లో 176 మంది శిక్షణ పొందగా 129 మంది క్వాలిఫై అయ్యారు. నీట్‌కు 180 మంది కోచింగ్ తీసుకోగా 143 మంది క్వాలిఫై అయ్యారు. చివరగా ఐఐటీలో 12 మంది, నిట్‌లో 30 మంది, నీట్ ఎంబీబీఎస్‌లో 13 మంది విద్యార్థులు సీట్లు సాధించారు. మొత్తం 55 మంది విద్యార్థుల్లో 20 మంది విద్యార్థినులు ఉండటం విశేషం. వీరు కాకుండా బీడీఎస్‌లో మరో 14 మందికి సీట్లు వచ్చే అవకాశం ఉంది. జీఎఫ్‌టీఐ, సెంట్రల్ యూనివర్సిటీల్లో 19 మందికి సీట్లు లభిస్తాయి. ఈ ఏడాది కొత్తగా మరో 7 ఐఐటీ%-%నీట్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. కొత్తగా ఏర్పాటు చేసే సెంటర్లతో 1,411 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది. బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి అన్నారు. సమావేశం చివరిలో ఐఐటీ, నిట్, నీట్‌లో సీట్లు సాధించిన విద్యార్థులకు మెమొంటోలు, ఒక్కో విద్యార్థికి రూ.లక్ష చొప్పున చెక్ స్వయంగా అందించి వారితో విడివిడిగా ఫోటోలు దిగారు. ఈ సమావేశంలో మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, అధికారులు పాల్గొన్నారు.

## హంద్రీ నీవా ద్వారా కుప్పంకు చేరిన ‘కృష్ణమ్మ’



-మొదటిపేజీ తరువాయి

ఆయా ప్రాజెక్టుల నుంచి గరిష్ట మొత్తంలో నీటిని వివిధ లిఫ్టుల ద్వారా, కాలువల ద్వారా ఇతర రిజర్వాయర్లకు, చెరువులకు, పంటలకు మళ్లిస్తున్నారు. ఈ ఏడాది జులై నెలలోనే కష్ణాకు భారీ వరద రావడంతో పెద్ద ఎత్తున నీటినికి సీమ ప్రాంతానికి తరలించి ప్రాజెక్టులు నింపుతున్నారు. ప్రస్తుతం కష్ణా డెల్టాలోని ఆయకట్టుకు ఈ ఏడాది జూన్ 1 తేదీ నుంచి ఇప్పటి వరకూ 52 టీఎంసీల నీటిని రైతులు వినియోగించుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన సమర్థ నీటి నిర్వహణతో గతంతో పోలిస్తే ఈసారి అదనంగా 12 టీఎంసీల వినియోగం జరిగింది. గోదావరి బేసిన్ లోని సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ ద్వారా ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలను యథాతథంగా దిగువకు సముద్రంలోకి వదులుతున్నారు. గోదావరి డెల్టాలోని పంటల సాగుకు సీజన్ ప్రారంభం నుంచి ఇప్పటి వరకూ 70 టీఎంసీల మేర నీటిని ఆయకట్టుకు విడుదల చేశారు. పెన్నా బేసిన్లో వెలిగోడులో 15 టీఎంసీలు, సోమశిలలో 56 టీఎంసీలు, కండలేరులో 31 టీఎంసీల నీరు నిల్వ ఉంది. వంశధార బేసిన్లోని గొట్టా బ్యారేజీ నుంచి ఈ సీజన్లో 8 టీఎంసీల నీటిని ఆయకట్టుకు అందించింది ప్రభుత్వం. మొత్తంగా చూస్తే ఆగస్టు 24 నాటికి ప్రధాన జలాశయాల్లో 650 టీఎంసీల మేర నీరు నిల్వ ఉంది. ఈ ఏడాది ఇప్పటి వరకు కష్ణా, గోదావరి, వంశధార బేసిన్లలో కలిపి 309 టీఎంసీల నీటిని ఆయకట్టు అవసరాలకు వినియోగించారు. సర్ ఆర్థర్ కాటన్ ధవళేశ్వరం బ్యారేజీ నుంచి 70 టీఎంసీలు, ప్రకాశం బ్యారేజీ నుంచి 52 టీఎంసీలు, వంశధార నుంచి 8 టీఎంసీల మేర నీటిని కాలువలకు విడుదల చేశారు. పోతిరెడ్డిపాడు, హంద్రీ నీవా, నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా ఈ సీజన్లో ఇప్పటి వరకు 156 టీఎంసీల నీటి వినియోగం జరిగింది. ఈ ఏడాది హంద్రీ%-%నీవా ప్రధాన కాలువ ద్వారా మల్యాల ఎత్తిపోతల నుంచి రాయలసీమ ఉమ్మడి జిల్లాల్లో ఉన్న లక్షల ఎకరాల ఆయకట్టుకూ సాగునీరు అందిస్తున్నారు. హంద్రీనీవా కాలువల వెడల్పు చేయడంతో 738 కి.మీ ప్రయాణించి కష్ణా జలాలు చిత్తూరు జిల్లా చివరి ప్రాంతాలకు చేరుతున్నాయి. కష్ణా జలాలు ఇప్పటికే కుప్పం బ్రాంచ్ కెనాల్ కు చేరుకున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు సూచనలతో ఏడాది కాలంగా చేపట్టిన సమర్థ నీటి నిర్వహణ, నిరంతర పర్యవేక్షణ ద్వారా పంటలకు అవసరమైన సాగునీరు సకాలంలో ఇవ్వడంతో పాటు... రానున్న కాలానికి అవసరమైన విధంగా రిజర్వాయర్లను నీటితో నింపుతున్నారు.

## ఎరువుల కొరత రానీయం

-మొదటిపేజీ తరువాయి



చేరాయి, మిగిలిన 0.90 లక్షల మెట్రిక్ టన్నులు గంగవరం, కాకినాడ, విశాఖపట్నం, ఒరిస్సా పోర్టుల ద్వారా త్వరలో చేరనున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 6.48 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయి, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దు. ఎరువుల సరఫరాలో కేంద్రం%-%రాష్ట్రం సమన్వయంతో 50:50 నిష్పత్తిలో పంపిణీ జరుగుతోందని మంత్రి స్పష్టం చేశారు. కేంద్రం నుండి ఇప్పటి వరకు 3.50 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 1.30 లక్షల మెట్రిక్ టన్నులు చేరాయని, 0.47 లక్షల మెట్రిక్ టన్నులు రాబోతున్నాయని తెలిపారు. ఆగస్టు నెలలో 1.65 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించగా, అందులో 0.75 లక్షల మెట్రిక్ టన్నులు ఇప్పటికే రాష్ట్రానికి చేరాయని, మిగిలిన 0.90 లక్షల మెట్రిక్ టన్నులు గంగవరం, కాకినాడ, విశాఖపట్నం, ఒరిస్సా పోర్టుల ద్వారా త్వరలో చేరనున్నాయని వివరించారు. రైతులకు ఎరువులు పారదర్శకంగా, సమయానికి అందించేందుకు ఇంటిగ్రేటెడ్ ఫెర్టిలైజర్ మేనేజ్మెంట్ సిస్టం ద్వారా పర్యవేక్షణ కొనసాగుతోందని మంత్రి తెలిపారు. ఈ విధానం వల్ల ఎరువుల నిల్వలు, అవసరాలు, పంపిణీపై రియల్ టైమ్ సమాచారం అందుతుందని చెప్పారు. జిల్లా స్థాయి అధికారులు, సహకార సంఘాలు, వ్యవసాయ శాఖ సంయుక్తంగా సమన్వయం చేసుకుంటూ ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకుంటున్నారని వివరించారు.

# ట్రంప్ ఎఫెక్ట్... రొయ్యిలపై తీవ్ర ప్రభావం



**ఏలూరు :** ఆంధ్రప్రదేశ్ రొయ్యల ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ట్రంప్ భారత్ నుంచి ఎగుమతుల సుంకం పెంచడంతో రొయ్యల పెంపకం దారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ దేశంలోనే రొయ్యల ఉత్పత్తి, ఎగుమతులలో ప్రథమ స్థానంలో ఉంది. దేశవ్యాప్తంగా పండించే మొత్తం రొయ్యలలో సుమారు డెబ్బయి శాతం ఆంధ్రప్రదేశ్ నుంచే ఉత్పత్తి అవుతున్నాయి. రొయ్యలు అంటే ఇష్టపడే వారు ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా ఉండటంతో వీటి ధర కూడా ఎక్కువగా ఉంటుంది. 1990వ దశకం నుంచి రొయ్యలకు అధిక ధర లభించడంతో వాటిని ఉత్పత్తి చేసే చేరువల సంఖ్య కూడా ఎక్కువగా పెరిగింది. ఆంధ్రప్రదేశ్ లో పంట పొలాలను కూడా రొయ్యల చెరువులుగా మార్చి మరీ ఉత్పత్తి చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణా, నెల్లూరు జిల్లాలు రొయ్యల ఉత్పత్తి కేంద్రాలుగా పేరుగాంచాయి. ఈ ఉత్పత్తి ప్రధానంగా అమెరికా, యూరప్, జపాన్ వంటి దేశాలకు ఎగుమతి అవుతుంది.కానీ ఇటీవల అమెరికా ప్రభుత్వం భారతీయ రొయ్యలపై ఇరవై ఐదు శాతం సుంకాన్ని విధించింది. ఇది ఇప్పటికే ఉన్న యాంటీ-డంపింగ్ డ్యూటీలు, కౌంటర్‌వైలింగ్ డ్యూటీలకు అదనంగా ఉండటంతో, మొత్తం రుసుము 30 నుంచి 37 శాతం వరకు పెరిగింది. ఈ భారీ సుంకాల కారణంగా అమెరికా మార్కెట్లో భారత రొయ్యల కొనుగోలుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఎక్వడార్, వియత్నాం, ఇండోనేషియా వంటి దేశాలు తక్కువ రుసుములతో రొయ్యలను అమెరికాకు సరఫరా చేస్తుండటంతో వాటినే కొనుగోలు చేస్తున్నారు.. ట్రంప్ సుంకాల ప్రభావం ఆంధ్రప్రదేశ్ లోని రొయ్యల రైతులపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. అమెరికా మార్కెట్లో డిమాండ్ తగ్గిపోవడంతో ఎగుమతిదారులు కొనుగోలు ఆర్డర్లను తగ్గించడంతో రొయ్యల రైతులు ఇబ్బందులు పడుతున్నార. రొయ్యలు మామూలుగా అయితే ఎగుమతి ధర కిలోకు 270 రూపాయల నుంచి 300 రూపాయల వరకు ఉండగా, ఇప్పుడు మరింత పడిపోయింది. దేశీయ మార్కెట్ లోనే అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు మూడు లక్షల మంది రొయ్యల సాగులో నేరుగా ఉపాధి పొందుతుండగా, ప్యాకింగ్, ప్రాసెసింగ్, ఐస్ తయారీ, రవాణా, ఫీడ్ ఉత్పత్తి వంటి అనుబంధ రంగాల్లో మరికొన్ని లక్షల మంది ఆధారపడుతున్నారు. రొయ్యలకు గిట్టుబాటు ధర లభించకపోతే వీళ్లంతా ఆర్థికంగా ఇబ్బందులు పడే అవకాశాలున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరుతున్నారు.

# అప్రూవర్ గా మారిన నారాయణస్వామి



**తిరుపతి :** ఏపీ లిక్కర్ కేసులో మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి అప్రూవర్‌గా మారినట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు ఈ కేసులో నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు అప్పటి ఎక్సైజ్ మంత్రి నారాయణ స్వామిని ప్రశ్నించారు సిట్ అధికారులు. ఈ క్రమంలో కొన్ని విషయాలు ఆయన బయట పెట్టినట్టు తెలుస్తోంది. తాను తప్పు చేయలేదని తప్పించుకునే ప్రయత్నం చేశారాయన. సిట్ అడిగిన ప్రశ్నలకు తనకు తెలిసిన సమాచారం అంతా చెప్పానని శనివారం మీడియాతో ముందు ప్రస్తావించారు. ఈ కేసులో ఆయన తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఒకటి రెండుసార్లు లిక్కర్ పాలసీపై ఆయన అసహనం వ్యక్తం చేసిన సందర్భాలు లేకపోలేదు. ఈ క్రమంలో ఆయన అప్రూవర్‌గా మారినట్టు చెబుతున్నారు. అదే జరిగితే అధినేత మెడకు ఈ కేసు చుట్టుకోవడం ఖాయమని అంటున్నారు. ఈ కేసులో కీలక నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్పల బెయిల్ పిటిషన్ విషయంలో సిట్ కొన్ని విషయాలను న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. దర్యాప్తు పూర్తి అయ్యిందని, ఇలాంటి సమయంలో బెయిల్ ఇవ్వలేమంటూ నిందితుల బెయిల్ పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ లెక్కన మాజీ మంత్రి అప్రూవర్‌గా మారినట్టేనని అంటున్నారు. అదే జరిగితే అంతిమ లబ్దిదారులు చుట్టూ ఉచ్చు బిగిసుకున్నట్లే. ప్రస్తుతం నిందితులు ఇచ్చిన సమాచారాన్ని మరోసారి క్రోడీకరించే పనిలో నిమగ్నమైంది సిట్. అంతిమ లబ్దిదారుడికి నేరుగా నోటీసులు ఇచ్చి అరెస్టు చేయాలని ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. సిట్ నోటీసు ఇవ్వగానే హైకోర్టును ఆశ్రయిస్తారు. సిట్ వేసిన ఛార్జిషీటులో ఆనాటి సీఎంని చేర్చలేదు. కాకపోతే పలుమార్లు ప్రస్తావించింది. లిక్కర్ వ్యవహారంలో ఇప్పటికే జగన్ చుట్టూ ఉండే కోటరీని అరెస్టు చేసింది. ఎంపీల నుంచి ఆ శాఖ మంత్రి వరకు విచారణ చేసింది. కాకపోతే ఓ ఎంపీని అరెస్టు చేసింది. మాజీ మంత్రి నారాయణ స్వామిని విచారించింది. నేరుగా అంతిమలబ్దిదారుడి ఎవరో పని తేల్చేపనిలో పడిందట సిట్. సెప్టెంబరులో మొదలుకానున్న అసెంబ్లీ సమావేశాల నుంచి అరెస్టు ఖాయమనే ప్రచారం సాగుతోంది.

## సంపాదకీయం

# సమస్యను వదిలి స్వార్థ రాజకీయం

ఎంత పాత తెలుగు సినిమాలోనైనా నగలు తాకట్టు లేదా కొనే దుకాణాన్ని చూపే సన్నివేశంలో తలపై టోపీ పెట్టుకొని, వచ్చి రాని తెలుగు మాట్లాడే మార్వాడీనే చూపిస్తారు. అంటే తెలుగు ప్రేక్షకుడు ఆ వ్యాపారంలో మరొకరిని అంగీకరించడనే భావన అప్పుడే సినిమావాళ్లలో ఏర్పడింది. మద్రాస్ వీధుల్లో చిత్రీకరించిన తెలుగు సినిమాలో ఇలా ఉందంటే సుమారు వందేండ్ల క్రితమే మార్వాడీలు ఈ రెండు రాష్ట్రాల్లో అలా స్థిరపడ్డారన్నమాట. డబ్బు, పెట్టుబడితో ముడిపడి ఉన్న సకల వ్యాపారాల్లో వారు బ్రిటిష్ కాలంలోనే మార్వాడీలు దేశమంతా విస్తరించారు. తెలంగాణ లేదా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కూడా ఆ విస్తరణకు లోబడిన ప్రాంతాలే. యాభై, అరవై ఏండ్ల క్రితమే హైదరాబాద్‌లోని కోఠి ప్రాంతంలో 'మార్వాడీ భోజనాలయ్' ఉండేది. అందులో కేవలం ఉత్తరాది వంటకాలు వడ్డించినా అందరూ తినేవారు. ఆ హొటల్‌కు ఒక జాతిని తెలిపే పేరు పెట్టడంలో ఎన్నో అర్థాలున్నాయి. ఇప్పుడైతే దేశంలో మార్వాడీ అంటే తెలియనివారు ఉండరని చెప్పవచ్చు. ఆ పదాన్ని కొన్ని సందర్భాల్లో విశేషణంగా కూడా వాడతారు. అధిక వడ్డీతో తీరని అప్పును 'అది మార్వాడీ వడ్డీ' అని చెప్పుకొంటారు. వ్యాపార విషయాల్లో సాటి మనుషులతో మార్వాడీ నిర్దయగా, నిరంకుశంగా ఉంటాడనడానికి ఇవి తార్కాణాలు. అయితే ఈ కారణాలతో జాతి మొత్తాన్ని ఒక్క గాటన కట్టలేము. ఎందుకంటే దేశంలో ఎన్నో పరిశ్రమలు స్థాపించిన బిర్లా, మిట్టల్, దాల్మియా, బజాజ్, జిందాల్ కుటుంబాలు కూడా మార్వాడీ సంతతే. అయినా సరే, దేశంలోని వివిధ ప్రాంతాల్లో మార్వాడీలకు వ్యతిరేకంగా లేవనెత్తిన ఉద్యమాలను కూడా తప్పుపట్టలేము. మార్వాడీల్లోని కొత్త తరం దూకుడు వల్ల కొంతకాలంగా స్థానికుల్లో అసహనం, వ్యతిరేకత గూడుకట్టుకున్నాయి. 'మా నేలపై మీ వ్యాపార పెత్తనమేమిటి?' అనే ప్రశ్నలు రాజుకుంటున్నాయి. అసోం రాష్ట్రంలో ఆగస్టు 13న ఒక మార్వాడీ యువకుడు 17 ఏండ్ల అస్సామీ అమ్మాయితో అసభ్యంగా ప్రవర్తించడంతో స్థానిక అస్సామీ సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టాయి. రాజీపడిన ఆ యువకుడి కుటుంబం మోకాళ్లపై కూర్చోని బహిరంగ క్షమాపణ చెప్పక తప్పలేదు. ఇంతటితో ఆగకుండా అస్సామీ సంఘాలు కొన్ని డిమాండ్లను కూడా మార్వాడీల ముందుంచాయి. స్థానికుల భూములు కొనవద్దని, దుకాణాల్లో 90 శాతం అస్సామీలకే ఉద్యోగాలు ఇవ్వాలని, దుకాణాల బోర్డులను హిందీలో కాకుండా స్థానిక భాషలో ఏర్పాటు చేయాలని పట్టుబట్టారు. అంటే ఆ సంఘటన మాధ్యమంగా స్థానికుల్లో ఉన్న ఇన్నేళ్ల అసహనం బయటపడింది. 2023 డిసెంబర్‌లో బెంగళూరులోని చిక్కపేటలో మార్వాడీలు దుకాణాల బోర్డు విషయంలో కన్నడ భాషను పట్టించుకోవడం లేదని, నామమాత్రంగా చిన్న అక్షరాలు వాడుతున్నారని కన్నడ సంఘాలు గొడవకు దిగాయి. చివరకు ఇంగ్లిషులో చిన్న, కన్నడంలో పెద్ద అక్షరాలతో దుకాణాల బోర్డులు మార్చక తప్పలేదు. ఇక్కడ కూడా ఇది కేవలం భాషకు సంబంధించిన చిన్న విషయంగా కొట్టిపారేయలేము. స్థానికులకు మార్వాడీల పట్ల ఉన్న వ్యతిరేకతను ఈ విధంగా వ్యక్తపరిచారని కూడా అనుకోవచ్చు. పదేండ్ల క్రితం ఒడిశాలో ఓ సంఘటన మూలంగా మార్వాడీల ఆస్తుల ధ్వంసమే జరిగింది. వరద బాధితుల సహాయార్థం విరాళాల సేకరణకు వెళ్లిన యువకులతో ఓ మార్వాడీ దుకాణాదారు అవమానకరంగా మాట్లాడటంతో ఈ గొడవ మొదలైంది. దాంతో స్థానికులపై పట్టింపులేని మార్వాడీలు ఇక్కడి నుంచి వెళ్లిపోవాలనే నినాదం మార్మోగింది. మొఘలుల కాలంలో ఆ ప్రాంతానికి వలస వచ్చిన మార్వాడీలు మొత్తం వ్యాపారాలను కైవసం చేసుకొని అధిక ధరలు, నాణ్యతలేని సరుకులతో ప్రజల రక్తాన్ని పీల్చుకుంటున్నారని స్థానిక నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సెగ బీహార్, పశ్చిమ బెంగాల్‌కు కూడా పాకే ప్రమాదాన్ని రాజకీయ ప్రమేయంతో నిలువరించారు. 2021లో మెదక్ జిల్లా తూప్రాన్‌లో 'మార్వాడీ హటావో, తూప్రాన్ బచావో' అనే ఆందోళన మొదలవగా స్థానిక అగర్వాల్ సంఘ నేతలు దీన్ని సామరస్యంగా పరిష్కరించారు. తెలంగాణ అభివృద్ధిలో తాము భాగమని, సమాజానికి తిరిగివ్వడం తమ బాధ్యత అని చెప్పి స్థానికులను వారు శాంతింపజేశారు. తిరిగి ఇప్పుడు అమనగల్‌లో మార్వాడీలకు వ్యతిరేకంగా ఆందోళన మొదలైంది. రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల నుంచి వచ్చినవారు స్థానికుల వ్యాపారాలను దెబ్బతీస్తున్నారు, సగానికి పైగా నాణ్యత లేని వస్తువులను అమ్ముతున్నారని వారు అంటున్నారు. నాసిరకం సరుకు తక్కువ ధరలకు అమ్మి, మడిగెల కిరాయిలు పెంచి స్థానిక వ్యాపారుల షాపులు మూతబడేలా చేస్తున్నారన్నది వారి వాదన. దీనికి నిరసనగా స్థానిక వ్యాపారస్థులు ఈ నెల 18న తలపెట్టిన అమనగల్ బంద్ అందరి దృష్టిలో పడింది. అయితే వివిధ కారణాల వల్ల బంద్‌ను వాయిదా వేసినట్టు వారు ప్రకటించారు. ఈ మధ్య సికింద్రాబాద్‌లో పార్కింగ్ విషయంలో వచ్చిన గొడవలో మార్వాడీ వ్యక్తులు ఒక యువకుడిపై చేసిన దాడి మరో వివాదానికి మూలమైంది. వివిధ స్థానిక అస్తిత్వ సంఘాలు, ఉద్యమకారులు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి మొత్తం మార్వాడీ సమాజాన్ని లక్ష్యంగా చేసుకొని ప్రకటనలు ఇస్తున్నారు. స్థానికుల్లో పెల్లుబుకిన ఈ విమర్శ, అసహనం నుంచి మార్వాడీలను కాపాడేందుకు బీజేపీ నేతలు, హిందుత్వవాద సంఘాలు ముందుకువచ్చాయి. మార్వాడీలపై అసహనానికి వాస్తవ కారణాలేంటి, వాటిని ఎలా సద్దుమణిగేలా చేయాలనే దిశలో బీజేపీ నేతలు ఆలోచించకుండా, వివాదాన్ని పెంచి స్వార్థ రాజకీయ ప్రయోజనాలు సాధించుకోవడానికి ప్రయత్నించడం విషాదకరం. స్థానిక హిందూ సంఘాల పెద్దలు, బీజేపీ నేతలు కొందరు ఈ మార్వాడీ వ్యతిరేకతను పాకిస్థాన్ సృష్టి అంటున్నారు. కమ్యూనిస్టులు దీనికి వంతపాడుతున్నారని చెప్తున్నారు. రోహింగ్యాల ప్రస్తావన తెస్తున్నారు. ఈ మాటలతో అసలు సమస్యను పక్కదారి పట్టించడమే వారి ఉద్దేశం.

# పోలియో టీకా ఆవిష్కర్త సాబిన్




పోలియో అని సాధారణంగా పిలవబడే 'పోలియోమైలైటిస్' అనే వ్యాధి వైరస్ ద్వారా కలిగి, నాడీ మండలాన్ని దెబ్బ తీసే ఒక వ్యాధి. పోలియో పేరు అందరికీ సుపరిచితమైందే. మనం ఇది మెదడు లోతుల లోనూ, వెన్నుపాము లోనూ ఉండే నాడీకణాలకు వచ్చే వ్యాధి. ఈ వ్యాధిని కలిగించేది "పోలియో మైలెలిటీస్" వైరస్. ఇవి చాలా సూక్ష్మ మైన వైరస్లు. ఈ వైరస్లు నోటిద్వారా శరీరంలోకి చేరతాయి. నాడీ కణా లలో స్థావరం ఏర్పరచుకుంటాయి. మెదడులో, వెన్నుపా ములో ఉండి శరీరానికి ఆదేశాలు పంపే చాలా కణాలను నాశనం చేయటానికి ప్రయత్ని స్తాయి. వైరస్ల వల్ల కొద్దిగా జ్వరం, గొంతునొప్పి, తలనొప్పి, వికారం, వాంతులు, బేదులు మొదలైన లక్షణాలు ముందుగా కనిపిస్తాయి. దీనిని "పసిపిల్లల పక్షవాతం" అని కూడా అంటారు. దీనిని రాకుండా నిరోధించ వచ్చు. అందుకే చిన్న పిల్లలకు టీకాలు వేస్తారు. అంగవైకల్యం కలిగించే ఈ వ్యాధి రాకుండా ఉండటానికి టీకామందు కనిపెట్టిన వైద్యశాస్త్రవేత్త ఆల్బర్ట్ బ్రూస్ సాబిన్. ఆల్బర్ట్ బ్రూస్ సాబిన్ (జననం అబ్రామ్ శాపర్‌స్టీన్ బీ 1906 ఆగస్టు 26 - 1993 మార్చి 3) ఒక పోలిష్ అమెరికన్, వైద్య పరిశోధకుడు, నోటి పోలియో వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేసి ప్రసిద్ధి చెందిన వ్యక్తి. ఇది పోలియో వ్యాధిని నిర్మూలించడంలో కీలక పాత్ర పోషించింది. 1969-72లో, అతను ఇజ్రాయెల్‌లోని వైజ్మాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అధ్యక్షుడిగా పనిచేశాడు. 1930 లో, అతను యునైటెడ్ స్టేట్స్ పౌరుడు అయ్యాడు. 'సాబిన్ న్యూయార్క్ యూనివర్సిటీలో చదివి 1931లో మెడికల్ డిగ్రీ తీసుకున్నాడు. 1931-1933 వరకు న్యూయార్క్ నగరంలోని బెల్లేవ్ హాస్పిటల్‌లో అంతర్గత మెడిసిన్, పాథాలజీ, శస్త్రచికిత్సలో శిక్షణ పొందాడు. 1934 లో ఇంగ్లాండ్‌లోని ది లిస్టర్ ఇన్స్టిట్యూట్ ఫర్ ప్రివెంటివ్ మెడిసిన్‌లో పరిశోధనలు జరిపాడు. తరువాత రాక్‌ఫెల్లర్ ఇన్స్టిట్యూట్ ఫర్ మెడికల్ రీసెర్చ్ లో చేరాడు. ఆ సమయంలో, అతను ముఖ్యంగా అంటు వ్యాధుల పరిశోధనపై, తీవ్రమైన ఆసక్తిని పెంచుకున్నాడు. 1971లో సిన్సినాటి యూనివర్సిటీలో ఎమెరైటిస్ ప్రొఫెసర్ అయ్యాడు. 1974 నుండి 1982 వరకు సౌత్ కరొలినాలో ఉన్న చార్లెస్టన్ యూనివర్సిటీలో పరిశోధక ప్రొఫెసర్ గా పని చేశాడు. ఆకాలంలో పోలియో ఎంతో మందిని వికలాంగులను చేయడం చూసి, ఆ వ్యాధి కలిగించే వైరస్ల మీద పోరాడాలని నిశ్చయించు కున్నాడు. పోలియో వ్యాధిని కలిగించే వైరస్ మూడు రకాలుగా ఉంటుంది. సాబిన్ మిలియన్ల కొద్దీ పోలియో వైరస్ లను పెంచి, మొదట దానిని కోతుల మెదళ్లలో ఎక్కించి పరిశీలించాడు. చంపిన వైరసన్ ను ఇంజెక్షన్ ద్వారా ఎక్కించటం కంటే సజీవమైన, బలహీన పరచ బడిన వైరసన్ను నోటి ద్వారా ఇచ్చేందుకు వీలుగా పరిశోధనలు చేశాడు. పోలియో వైరస్ యొక్క ఉత్పరివర్తన జాతుల ఆధారంగా సాబిన్ నోటి ద్వారా వేసే టీకాను అభివృద్ధి చేశాడు. ఇది యాంటీబాడీ ఉత్పత్తిని ప్రేరేపించింది, కాని పక్షవాతం కలిగించలేదు. అతని నోటి టీకా తీఉకున్న వాళ్లలో స్వయంగా తాను, తన కుటుంబం, అతడి సహచరులూ ఉన్నారు. సాబిన్ యొక్క మొట్టమొదటి క్లినికల్ ట్రయల్స్ 1954 చివరలో చిల్లికోథే ఓహియో రిఫార్మేటరీలో జరిగాయి. 1956 నుండి, అతను రష్యన్ సహచరులతో కలిసి నోటి టీకాను పరిపూర్ణం చేయడానికీ, దాని అసాధారణ ప్రభావాన్ని, భద్రతనూ నిరూపించడానికీ పనిచేశాడు. ఈ టీకా పేగులలో పనిచేసి, పోలియో వైరస్ రక్తప్రవాహంలోకి రాకుండా నిరోధించింది. 1957 నాటికి మూడు దురకాల పోలియో వైరస్ను వేరుచేయ గలిగాడు. దానితో పోలియో మందును తయారు చేశాడు. దానిని స్వచ్ఛంద సేవకులపైన, అలాగే తనపైన ప్రయోగించి చూశాడు. ఆ పరీక్షలు విజయవంత మైనాయి. సాబిన్ తయారుచేసిన టీకా మందును 1960లో అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రభుత్వం ఆమోదించింది. సాబిన్ టీకాలో సజీవమైన వైరస్లుంటాయి. దీనిని చుక్కల మందుగా నోటిద్వారా ఇస్తారు. సంవత్సరంలోపు చిన్నపిల్లలకు ఆరు వారాలకొకసారి మూడుసార్లు టీకాలను ఇస్తారు. 1 1/2 నుండి 2 సంవత్సరాల లోపువారికి రెండవసారి ఇస్తారు. ఈ టీకాలు వేయటానికి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తారు. టీక ధర ఎక్కువ అవుతుందని సాబిన్ తన టీకాకు పేటెంట్ తీసుకోడానికి నిరాకరించాడు. మానవాళికి మహోపకారం చేశాడు. సాబిన్ మెదడు వాపు, డెంగ్యూతో సహా ఇతర వైరల్ వ్యాధులకు కూడా టీకాలను అభివృద్ధి చేశాడు. వైరస్లు, కొన్ని రకాల క్యాన్సర్ల మధ్య సంబంధాలను కూడా పరిశోధించాడు. బలహీనపడిన లేదా మృత వ్యాధికారక బ్యాక్టీరియాను వ్యక్తి శరీరంలోకి ప్రవేశ పెడితే, శరీరంలోని తెల్లరక్తకణాలు ప్రేరేపితమై, వ్యాధిపై పోరాడేందుకు యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తాయి. 1957లో ప్రారంభం కాగా, 1962లో దీనికి లైసెన్స్ దొరికింది. పోలియో వ్యాధికి పూర్తిగా టీకాలు వేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సిఫార్సు చేసింది. యునైటెడ్ స్టేట్స్ లో చిట్టచివరి పారలైటిక్ పోలియోమైఎలిటిస్ కేసు 1979లో నమోదైంది. 1994 నాటికి ఈ వ్యాధి అమెరికా ఖండంలో పూర్తిగా నిర్మూలించ బడింది. 2000 నాటికి చైనా, ఆస్ట్రేలియాతోపాటుగా 36 పాశ్చాత్య పసిఫిక్ దేశాలలో పోలియో నిర్మూలించబడినట్లు అధికారికంగా ప్రకటించబడింది. భారతదేశంలో పోలియోను నిర్మూలించే లక్ష్యంతో భారత ప్రభుత్వం 1995లో దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రారంభించింది. 1.5 లక్షల మంది సూపర్ వైజర్ల ఆధ్వర్యంలో 24 లక్షల మంది వైద్య వాలంటీర్లు పాల్గొని మొదటిసారిగా ఓరల్ పోలియో వ్యాక్సిన్ అందించారు. 2011 నుంచి 2014 వరకు దేశంలో ఒక్క పోలియో కేసు కూడా నమోదు కాకపోవడంతో 2014, మార్చిలో ప్రపంచ ఆరోగ్య సంస్థ పోలియో రహిత దేశంగా ప్రకటించింది.

# బహుముఖ ప్రజ్ఞాశాలి ఏల్చూరి



ఏల్చూరి సుబ్రహ్మణ్యం ( ఆగష్టు 26, 1920 - ఫిబ్రవరి 25, 1995) ప్రసిద్ధ కవి, రచయిత, పాత్రి కేయులు. సహజ కవిగా, గొప్ప వక్తగా, ఉద్యమ ప్రవక్తగా, ప్రగతి శీల భావుకునిగా, తెలుగు సాహితీ లోకానికి సుపరిచితులు. ఆయన తెలుగు సాహిత్యంలో ప్రాముఖ్యత వహించిన అభ్యుదయ కవిత్వో ద్యమ ఆద్యుల్లో ఒకరు. అభ్యుద య కవితా యుగంలో ప్రగతి శీల భావ దురంధరులైన బెల్లం కొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయు లుతో కూడి, ఏల్చూరి సుబ్రహ్మ ణ్యం వెలువరించిన తొలి కావ్యం నయాగరా కవితల సంపుటి. అలా ముగ్గురు అభ్యు దయ నయాగరా కవులలో ఏల్చూరి ఒకరుగా నిలిచారు. తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఏల్చూరి సుబ్రహ్మణ్యం ఆగష్టు 25, 1920న రామయ్య. సుబ్బాయమ్మ దంపతులకు జన్మించారు. మద్దులపల్లి గురుబ్రహ్మశర్మ, భాగవతుల వెంకట సుబ్బారావు, అక్కిరాజు రామాపతి రావు, నాయని సుబ్బారావు తదితరుల వద్ద చిన్ననాడు విద్యా బుద్ధులు నేర్చారు. కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ఇంట్లోనే ఉండి, విజయవాడ యస్.ఆర్.ఆర్ కళాశాలలో బి.ఎ. డిగ్రీ చేశారు. కవి సామ్రాట్ శిష్యుడు అయిన నందమూరి తారక రామారావు తో చిన్ననాటి నుండి స్నేహం ఉంది. అలాగే కొంగర జగ్గయ్య, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ప్రాణ స్నేహితుల్లా మెదిలారు. కుందుర్తి ఆంజనే యులు, బెల్లంకొండ రామ దాసు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ముగ్గురు విద్యార్థి దశలో చదువుతున్న రోజులలో పరిచయస్తులై, తరువాతి కాలంలో "నయాగరా" కవితా సంకలనం సమ కూర్పుకు కారకులు అయినారు. 'త్రివేణి' ఆంగ్లపత్రిక సంపాదకులు కోలవెన్ను రామకోటేశ్వరరావు, దేశిరాజు కృష్ణశర్మ, బెల్లంకొండ రాఘవరావు, గుడిపాటి వెంకట చలం, గుఱ్ఱం జాషువాల స్ఫూర్తిని పొంది, పులుపుల శివయ్య, కొల్లా వెంకయ్యల వల్ల కమ్యూనిస్టు ఉద్య మంలో కాలూనారు. 1940 లో నరసరావుపేటలో 'సన్యాసి' అన్న పత్రికను స్థాపించి అనిసెట్టి సుబ్బా రావు, దండమూడి కేశవరావు, బెల్లంకొండ రామదాసు, దేవరకొండ బాలగంగాధర తిలక్ మొదలైన కవుల తొలి రచనలను ఆ పత్రికలో ప్రచురించారు. అదే సంవత్సరంలో 'చిత్ర' అనే పత్రికను ప్రారంభిం చారు. 1941 లో నవ్యకళా పరి షత్తును స్థాపించి అనిసెట్టి సుబ్బా రావు, కుందుర్తి ఆంజనేయులు, బెల్లంకొండ రామదాసు, సముద్రాల రామానుజాచార్య, దేవరకొండ బాల గంగాధర తిలక్, రెంటాల గోపాలకృష్ణ మొదలైన అభ్యుదయ కవులు సభ్యులు గా కొనసాగారు. అలా ఆయా కవుల రచనలతో 1943 లో 'మాఘ్యమాల' కవితా సంపుటాన్ని వెలువరించారు. శ్రీశ్రీ కవిత్వ ప్రభావ స్ఫూర్తితో 1944 ఆగస్టులో బెల్లంకొండ రామదాసు, కుందుర్తి ఆంజనేయులు, ఏల్చూరి సుబ్రహ్మణ్యం ముగ్గురి కృషితో కవితా సంకలనం 'నయాగరా' వెలువడి అభ్యుదయ సాహిత్యోద్య మంలో అచ్చయిన తొలి కవితా సంపుటంగా నిలిచి పోయింది. అనిసెట్టి సుబ్బారావు, లక్ష్మీదేవిల పెళ్ళి కానుకగా గుంటూరులో విశ్వనాథ సత్యనారాయణ చేతుల మీదుగా ఆవిష్కృతం అయింది. నయాగర కవితా సంకలనంలో బెల్లంకొండ, ఏల్చూరి, కుందుర్తి ఒక్కొక్కరూ మూడేసి ఖండ కావ్యాలను రచించి 9 ఖండ కావ్యాల సంకలనంగా ప్రచురిం చారు. ఈ సంకలనంలో ...కుందుర్తి ఆంజనేయులు మూడు రచనలు... జయిస్తుంది, తరువాత, మన్యంలోబీ బెల్లంకొండ రామదాసువి... చెరసాల, నా గీతం, ఈ రోజునబీ అలాగే ఏల్చూరి సుబ్రహ్మణ్యం సంబంధిత....ప్రజాశక్తి, ఠాగూర్ చంద్ర సింగ్, విజయ ముద్ర ఖండ కావ్యాలు చేర్చ బడ్డాయి. 1956 లో తెలుగు సాహిత్యంలో ఏల్చూరి తొలి దీర్ఘ కవిత 'నవంబరు 7' విశాలాంధ్ర పత్రికలో వెలువడింది. తల్లావఝుల శివశంకర శాస్త్రి తో ఉన్న సాన్నిహిత్యం వల్ల ఏల్చూరి నవ్య సాహిత్య పరిషత్తు సభ్యునిగా చేరి, సమావేశాలకు హాజరయ్యారు. ప్రగతిశీల ఉద్యమాలలో పాల్గొన్నారు. వందలాది రష్యన్ కవితలను ఆంగ్ల మాధ్యమం ద్వారా అనువదించారు. నృసింహ స్వామి పై శతకం కూడా రాశారు. శ్రీరంగం శ్రీనివాసరావు, ఆరుద్ర, అబ్బూరి వరదరాజేశ్వర రావు సంయుక్తంగా రాసిన "మేమే" కావ్యాన్ని సుబ్రహ్మణ్యంకు అంకితం ఇవ్వడం విశేషం. ఆంగ్లంలో వచ్చిన వందలాది రష్యన్ కవితలను తెలుగులోకి అనువదించారు. సోవియట్ భూమి పత్రికలో సుమారు 40వేల పేజీల అనువాద రచన చేశారు అంటే ఆయన గొప్పతనం స్పష్టం అవుతుంది. అభ్యుదయ కవిగా, అంతకు మించి కృషి పాత్రికేయుడిగా ఆయన చేసిన కృషి సాటిలేనిది. 1940 లో నరసరావుపేటలో 'సన్యాసి' అనే పత్రికను స్థాపించి, ప్రముఖ కవుల రచనలు ప్రచురిం చారు. పొగాకు లోకం' (గుంటూరు) పత్రిక సంపాదకులుగా, 1941 - 42లో ఆంధ్ర సర్వస్వము సహాయ సంపాదకునిగా, 1954-56లో ఆకాశ వాణిలో స్క్రిప్టు రైటరుగా... రాయప్రోలు రాజశేఖర్, జలసూత్రం రుక్మిణనాథశాస్త్రి లతో కలిసి ఆకాశవాణికి ఎన్నో స్క్రిప్ట్ లందించారు. మద్రాస్‌లో సినిమా లకు పాటలు కూడా రాశారు. 1952లో సోషలిస్టు పత్రికలో, 1956లోనేత' పత్రిక సంపాద కులుగా, 1961-1988లో సోవియ ట్ భూమి పత్రిక సంపాదక వర్గంలో, తర్వాత మద్రాసులో అభ్యుదయ పత్రిక నిర్వాహకసభ్యునిగా పని చేశారు. ప్రముఖ వేణుగాన విద్వాంసులు ఏల్చూరి విజయ రాఘవరావు ఆయన సోదరులు కాగా, సాహితీవేత్త ఏల్చూరి మురళీధరరావు ఆయన కుమారుడు.

# ఎస్ జి టి పోస్ట్ సాధించిన లావణ్య కు సన్మానం

**డీఎస్సీలో ఎస్ జి టి పోస్టు సాధించిన బి. లావణ్య కు సిపిఎం పార్టీ నాయకులు అభినందనలతో సన్మానం**



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలం జి ఎర్రగుడి పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం జి ఎర్రగుడి గ్రామానికి చెందిన బి. పెద్ద పుల్లయ్య(లేట్) బి. కృష్ణవేణి, దంపతుల పెద్ద కుమార్తె బి లావణ్య 2025 డీఎస్సీ ఫలితాలు విడుదల్లో 94. 5.3.202 మార్కులు సాధించి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిచి ఎర్రగుడి గ్రామానికి పేరు తీసుకురావడం వల్ల సిపిఎం పార్టీ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పి. ఖాసిం, పత్తికొండ మండలం సిఐటియు కార్యదర్శి ఎం. రవిచంద్ర, తుగ్గలి మండలం రైతు సంఘం కార్యదర్శి కొండారెడ్డి, శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి ఎర్రగుడి గ్రామంలో సన్నకారు రైతు కుటుంబానికి చెందిన పి. పెద్ద పుల్లయ్య (లేట్) పిల్లల చిన్నతనంలోనే యాక్సిడెంట్లుగా మరణించినా ఆయన భార్య బి. లక్ష్మీదేవి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉన్నత చదువులు చదివించి ప్రభుత్వ ఉద్యోగులుగా తీర్చిదిద్దడం ఎంతో గర్వకారణం అని వారికి వారి కుటుంబానికి సిపిఎం పార్టీ అభినందనలు తెలియజేయడం జరిగిందిని బి లావణ్యను ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొని ప్రభుత్వ కొలువులను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బి చంద్రశేఖర్ యాదవ్, బి ఏకాంబరం, బాలసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి



**బద్వేల్ ఆగస్టు 24 (ప్రజా జ్యోతి న్యూస్)** ఈ నెల 27న జరగనున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా వినాయక ప్రతిమలు మరియు నిమజ్జనంలను శాంతియుతంగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని రూరల్ సీఐ కృష్ణయ్య ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బద్వేల్ మరియు గోపవరం మండల గ్రామాల పరిధిలోని ప్రజలందరూ గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా ఎటువంటి అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా నిర్వహించు కోవాలని వారు తెలిపారు. బద్వేల్ రూరల్ పరిధి లో ఉన్నటువంటి పీస్ కమిటీ సభ్యులతో బద్వేల్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఈరోజు సమావేశం ఏర్పాటు చేశారు సమావేశంలో పీస్ కమిటీ లోని సభ్యులు కూడా పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారి వారి సలహాలను తెలిపినారు. ఇప్పటికే పోలీసు శాఖ జారీ చేసిన నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించి పోలీసు శాఖకు ప్రజలందరూ సహకరించాలని రూరల్ సీఐ కృష్ణయ్య ఎస్సై శ్రీకాంత్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించలేని విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

**పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా :**



**బద్వేల్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి న్యూస్)** విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని సోమవారం ఎస్ఎఫ్ఐ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటిరెడ్డి సర్కిల్ వద్ద నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ గారికి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎద్దు రాహుల్ వీరపోగు రవి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈరోజు ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం గా జరిగింది. ప్రధానంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికే 14 నెలలు గడుస్తున్న కనీసం విద్యార్థులకు ఇచ్చినటువంటి హామీలు కానీ విద్యారంగ సమస్యలు పరిష్కారం చట్టం కానీ ఏది కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గుచేటని విద్యారంగంపై కూటమి ప్రభుత్వం చూపిస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు వంటి తీరును ఎస్ఎఫ్ఐ ఖండిస్తుందన్నారు. అలాగే అధికారంలోకి రాకముందు ఇచ్చినటువంటి హామీలు ఏమి కూడా అమలు చేయలేదు ఇందులో భాగంగా జీ.వో నెంబర్ 77 ను వెంటనే రద్దు చేయాలని మరియు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలు 3000 రూపాయలకు పెంచి మెరుగైనటువంటి వసతులు అందించాల్సిందిగా కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తమ మొండి వైఖరిని వీడి విద్యారంగ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి వెంటనే విద్యారంగంలో నెలకొని ఉన్న సమస్యలన్నిటినీ పరిష్కరించే దిశగా పనిచేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించని యెడల ఎస్ఎఫ్ఐగా కడప జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని పోరాటాన్ని కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎస్ఎఫ్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అజయ్, రాజశేఖర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మోహన్, జెర్మియా, చారి,నగర ఉపాధ్యక్షులు శ్రీనివాస్, అఖిలేష్, మండలనాయకులు రోహిత్,హర్ష, గిరి,సాగర్, లోకేష్, యశ్వంత్, డిగ్రీ విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# కడప జిల్లా హెడ్మాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా ప్రధానోపాధ్యాయులు జి. వెంకట సుబ్బారెడ్డి



**బద్వేల్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి న్యూస్)** జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. వెంకట సుబ్బారెడ్డి వరుసగా మూడోసారి వైఎస్ఆర్ కడప జిల్లా హెడ్మాస్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా హ్యాట్రిక్, అంతకుమునుపు వరుసగా మూడుసార్లు ప్రధాన కార్యదర్శిగా కూడా హ్యాట్రిక్ సాధించిన సందర్భమును పురస్కరించుకొని, పాఠశాల ఉపాధ్యాయులు మరియు నాన్-టీచింగ్ సిబ్బంది అందరూ కలిసి నేడు సాయంత్రం నాలుగు గంటల తర్వాత ఆయనను ఘనంగా సన్మానిస్తూ... ఉపాధ్యాయ బృందం తరపున మెమెంటో బహుకరించబడింది. తనపై చూపిన అభిమానానికి ధన్యవాదాలు తెలియజేసిన హెడ్మాస్టర్ ఉపాధ్యాయులందరికీ ఉద్దేశించి మాట్లాడారు. ఉపాధ్యాయులు తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన కోరారు. అలాగే విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ప్రతిఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ జి. భారతి, జూనియర్ కళాశాల ఇంచార్జ్ ఈ. జకరయ్య, ఫస్ట్ అసిస్టెంట్ గా. రామయ్య మరియు ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు మరియు నాన్-టీచింగ్ సిబ్బంది అందరూ పాల్గొని విజయవంతం చేశారు.

## చేనేత నగర్ లో భారీ చోరీ



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 25 ప్రజా జ్యోతి** ఇంటి తాళాలు పగలగొట్టి డబ్బు, బంగారు ఆభరణాలను దొంగలు దోచేశారు. సోమవారం ఉదయం వెలుగు చూసిన ఘటనపై బాధితులు ముదివేడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు.. అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి నియోజకవర్గం, కురబలకోట మమడలం, అంగళ్ళు గ్రామం, చేనేత నగర్ లో ఉండే బాష రాత్రి అంగళ్ళు సమీపంలోని బ్రాహ్మన వడ్డిపల్లిలో ఉన్న తన కూతురు ఇంటికి వెళ్లారు. ఉదయం వచ్చి చూస్తే దొంగలు ఇంట్లోని డబ్బు లక్ష, మరో మూడు లక్షలకు పైన విలువ చేసే బంగారు ఆభరణాలను దొంగలు దోచేసారని బాదితుడు ముదివేడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది

## అంకిశెట్టిపల్లె వైసీపీ సర్పంచి శరత్ రెడ్డి చెక్ పవర్ రద్దు



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 25 ప్రజా జ్యోతి** అంకిశెట్టిపల్లి గ్రామ వైసిపి సర్పంచి శరత్ రెడ్డి చెక్ పవర్ ను అధికారులు రద్దు చేశారు. అన్నమయ్య జిల్లా, మదనపల్లె మండలం, అంకిశెట్టిపల్లి గ్రామ వైసీపీ సర్పంచిగా పనిచేస్తున్న శరత్ రెడ్డి పై అవినీతి అక్రమాలు, రెండేళ్ల వ్యవధిలో రూ. 22 లక్షల నిధులు దుర్వినియోగానికి పాల్పడ్డట్లు జిల్లా డిపిఓ రాధా ఇతర అధికారుల విచారణలో తేలడంతో అతని చెక్ పవర్ ను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి రద్దుచేశారు. సర్పంచి శరత్ రెడ్డి తన పదవీ కాలంలో ప్రభుత్వ స్థలాలు విక్రయించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. అవినీతికి పాల్పడ్డ సర్పంచి చెక్ పవర్ రద్దు కావడంతో, పంచాయతీ కార్యదర్శి, ఈవోపిఆర్డీల పర్యవేక్షణలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నామని మదనపల్లి ఇంచార్జి ఎంపీడీవో మస్తాన్ తెలిపారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు



**చిన్నమండెం ఆగస్టు 25 ప్రజా జ్యోతి** పడమటికోన గ్రామం వడ్డేపల్లి నందు నూతనంగా వెలిసినటు వంటి శివాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు మంత్రి గారిని గజమాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు.

## జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు అధికారులతో స్వగ్రామంలో ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి మండిపల్లి



**చిన్నమండెం ఆగస్టు 25 ప్రజా జ్యోతి** రాష్ట్ర రవాణా యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు తన స్వగ్రామం బోరెడ్డిగారిపల్లి లో ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి తక్షణమే అక్కడికక్కడే అధికారులకు ఫోన్ చేసి సకాలంలో సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.అలాగే ప్రజలు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా కొంతమంది అధికారులు, నేతలు మరియు ప్రజలు మంత్రికి దుశాలవలు పుష్పగుచ్చంతో సత్కరించి సన్మానించారు.

## క్యూ ఆర్ కోడ్ ఆధారిత రైస్ స్మార్ట్ కార్డ్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న..... ఏపీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ రామకృష్ణ నాయుడు



**బూర్జ: ఆగస్టు 25 (ప్రజా జ్యోతి)** బూర్జ మండలం సచివాలయంలో క్యూఆర్ కోడ్ ఆధారిత రైస్ స్మార్ట్ కార్డ్స్ పంపిణీ కార్యక్రమంలో మార్క్ ఫెడ్ డైరెక్టర్ రామకృష్ణ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ స్మార్ట్ కార్డులను ఉచితంగా ఇంటింటికి అందజేస్తున్నామన్నారు. ఈ కార్డులు ఇచ్చేందుకు సచివాలయ ఉద్యోగులు వచ్చేటప్పుడు ఇంట్లో అందుబాటులో ఉండి ఈ కార్డులు తీసుకోవాలని అన్నారు. ఈ కార్డు ఏటీఎం సైజు కార్డు వలె ఉంటుందని ఇంటి యజమానికి కార్డు ఇస్తారు. ఈ కార్డుకు ఎలాంటి డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదని మనం కూడా డబ్బులు ఇవ్వకుండా ఉండాలని ఆయన అన్నారు. ఒకవేళ సచివాలయ ఉద్యోగులు మన ఇంటికి రాకపోయినట్లయితే మనం టెన్షన్ పడవలసిన అవసరం లేదని, రేషన్ డిపోల దగ్గరైన అడగవచ్చునని, అక్కడ కూడా గ్రామ వార్డు సచివాలయాల ద్వారా పంపిణీ జరుగుతుందని అందువల్ల అక్కడ కూడా మనం తీసుకువచ్చినని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ పద్మావతి, కూటమి నాయకులు, సచివాలయ సిబ్బంది , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాల అమలు పట్ల ప్రజలు సంతోష పడుతున్నారు.

## రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి నిమ్మల రామానాయుడు.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు. 25.** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అమలు చేస్తున్న సూపర్ సిక్స్ హామీ పథకాల పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృప్తి సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు తహసిల్దార్ కార్యాలయంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన క్యూఆర్ కోడ్ స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి నిమ్మల ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తో కలిసి స్మార్ట్ రైస్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నేడు స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ ద్వారా ఏ సమయంలోనైనా, ఎక్కడ నుండైనా రేషన్ పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం వెసులుబాటు కల్పించిందన్నారు. వృద్ధులకు, దివ్యాంగులకు, శివారు గ్రామాలకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీకి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రేషన్ డీలర్లకు మంచి గౌరవం కల్పించామని, వారు లబ్ధిదారులకు గౌరవ, మర్యాదలతో రేషన్ సక్రమంగా అందించాలన్నారు. ప్రజలు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు నడపాలని, గత ప్రభుత్వం విధ్వంసం వైపు నడిపించిందని మంత్రి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం ప్రజలందరూ చూస్తూనే ఉన్నారన్నారు. గత ప్రభుత్వంలో చేసిన సుమారు 15 లక్షల కోట్ల అప్పులను తీర్చే లక్ష్యంగా కృషి చేస్తూనే, అప్పులకు వడ్డీలను కడుతూ ఉన్నదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా మంచి పరిపాలన దక్షత కలిగిన మన ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని పరిస్థితులను చక్కదిద్దుతూ సంక్షేమం, అభివృద్ధిని కొనసాగించడం ఎంతో గొప్ప విషయమన్నారు. సామాజిక పింఛన్లు రూ.4 వేలు, దివ్యాంగుల పెన్షన్ రూ.6 వేలు పెంచి అందించడంతోపాటు, మంచానికే పరిమితమైన వారికి రూ.10 వేలు, రూ.15 వేలు పెన్షన్లను అందించడం మన ప్రభుత్వంలోనే సాధ్యమైందన్నారు. ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లను అందించడం లేదన్నారు. ప్రతి తల్లిదండ్రులు పిల్లలు బాగా చదువుకుని ఉద్యోగం రావాలని కోరుకుంటారని, మెగా డీఎస్సీ పేరిట 16,350 టీచర్ల పోస్టులను భర్తీ చేసుకోవడం జరిగిందన్నారు. అన్న క్యాంటీన్లలో తక్కువ రేటుకే అల్పాహారం, భోజనం అందజేయడం ద్వారా ప్రతిరోజు సుమారు 2.50 లక్షల పేదవారికి ప్రయోజనం కలుగుచున్నదన్నరు. రైతాంగానికి సంవత్సరానికి రూ.20 వేలు పెట్టుబడి సాయం అందజేస్తామన్న హామీ అమల్లో భాగంగా తొలి విడతగా కేంద్ర, రాష్ట్ర సాయంగా రూ.7 వేలు అందజేయడం జరిగిందన్నారు. పిల్లలు బాగా చదువుకుంటేనే కుటుంబం ఆర్థికంగా ఉన్నతంగా ఉంటుందనే ఆలోచన చేసిన మన రాష్ట్ర ముఖ్యమంత్రి, ముఖ్యమంత్రి కుటుంబంలో ఎంత పంది పిల్లలు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి రూ.13 వేలు తల్లికి వందనం పేరిట జమ చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది ఆగస్టు15న స్త్రీ శక్తి పేరిట మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. మత్స్యకారులకు రూ.20 వేలు అందజేశామని, అలాగే చేనేత కార్మికులకు జీఎస్టీ తగ్గించడం, పవర్ సబ్సిడీ, మగ్గం ఉన్నవారికి రూ.25 వేలు అందజేయడానికి క్యాబినెట్లో ఆమోదించడం జరిగిందన్నారు. సంక్షేమం, అభివృద్ధి ముందుకు తీసుకెళుతూనే, మన ఉప ముఖ్యమంత్రి పల్లె పండగ పేరిట ప్రతి గ్రామంలోనూ వాడవాడల సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకున్నారన్నారు. అలాగే రాష్ట్రంలో గుంటలు లేని రహదారుల నిర్మాణాలను పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణాలను వేగవంతం చేయడంతో పాటు, విశాఖ ఉక్కు కర్మాగారాన్ని, రైల్వే జోన్ ను సాధించుకున్నామన్నారు. జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ పంపిణీని మరింత పారదర్శకంగా, జవాబుదారీతనంతో నిర్వహించే లక్ష్యంగా పాత కార్డులు స్థానంలో క్యూఆర్ కోడ్ కలిగిన కొత్త రైస్ కార్డులను అందుబాటులో తీసుకొచ్చిందన్నారు. జిల్లాలోని కార్డుదారులందరికీ స్మార్ట్ రైస్ కార్డులను ఇంటింటికి వెళ్లి అందజేయడానికి నాలుగు దశల్లో చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఆగష్టు 25 నుండి 31 వరకు గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా అందజేయడం జరుగుతుందని, సచివాలయ సిబ్బంది పంపిణీ చేయగా మిగిలిన కార్డులను సెప్టెంబర్ 1 నుండి 15 వరకు రేషన్ షాప్ డీలర్ ద్వారా రేషన్ షాప్ వద్దకు వచ్చిన కార్డుదారులకు ఈ పాస్ డివైస్ నుండి డీలర్ అందజేస్తారన్నారు. సెప్టెంబర్ 16 నుండి 20 వరకు ఇంకా మిగిలిన కార్డులను మళ్ళీ గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది కార్డుదారుల ఇంటి వద్దనే అందజేయడం జరుగుతుందన్నారు. అప్పటికీ కార్డులు తీసుకోకపోతే వాటిని సెప్టెంబర్ 21 తేదీన తగిన కారణాలతో తహ సీల్దార్ కార్యాలయంలో అందజేస్తారని, కార్డుదారులు అక్కడ నుండి పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, డి.ఎస్.ఓ ఎన్. సరోజ, తహసిల్దార్ వై.దుర్గా కిషోర్, ఎ ఎస్ ఓ రవి శంకర్, స్థానిక నాయకులు రోజా రమణి, బోనం చిన్న బాబు, శ్రావణ కుమార్, అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# తొలగించిన వికలాంగుల పింఛన్లను పునర్దించాలని మున్సిపల్ కమిషనర్ కు సిపిఐ ఎంఎల్ వినతి



**గుంతకల్లు ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** ఎన్టీఆర్ భరోసా పింఛన్ పథకం కింద వికలాం గులకు ప్రభుత్వం ఇస్తున్న పింఛన్ రీ వెరిఫికేషన్ లో డాక్టర్ల తప్పిదం వలన తొలగించిన వాటిని పునర్దించాలని సోమవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ కి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ ఎం ఎల్ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను అందజేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు సదరం సర్టిఫికెట్లలో రీ వెరిఫికేషన్ లో 40 శాతం కంటే తక్కువ అంగవైకల్యం ఉన్నదని వారి పెన్షన్లను రద్దు చేస్తూ వందలాది మందికి నోటీసులు ఇవ్వడం జరిగింది. వికలాంగులు ప్రభుత్వం పింఛన్ మీదే ఆధారపడి జీవించుచున్న అనేకమంది పేదలు సెప్టెంబర్ నెల నుండి ఏ విధంగా జీవించాలని తీవ్ర మానసిక ఆందోళనకు గురై కూటమి ప్రభుత్వం మీద తీవ్ర నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నది. ఇక్కడే కాకుండా ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా దాదాపుగా 20,000 వేల పింఛన్లు,రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా లక్ష వికలాంగుల పెన్షన్లను అనర్హులుగా తెలుపు తూ రద్దు పరుస్తూ నోటీసులు ఇస్తుండడంతో రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు అందరూ రోడ్ల మీదికి వచ్చి ప్రభుత్వం మీద తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం జరుగుతున్నది.డాక్టర్లు మానవ త్వం లేకుండా బాధ్యత రాహి త్యంతో ప్రభుత్వం చెప్పిన దానికి తలవంచి వేలాదిమంది వికలాంగుల పింఛన్లను అనర్హు లుగా తెలుపుతూ 40 శాతం కంటే తక్కువగా చూపించడం తో అర్హులైన వికలాంగులకు తీవ్ర అన్యాయం జరిగినది. రాష్ట్ర ప్రభుత్వం కుట్రపూరితం గా డాక్టర్ల ద్వారా అర్హులైన వికలాంగులను అనర్హులుగా ప్రకటించడం జరిగినది.రాష్ట్ర ప్రభుత్వం పింఛన్లను తగ్గించు కోవడం కోసమే దుర్మార్గంగా అనాలోచితంగా వ్యవహరిం చడం జరుగుతున్నది.రాష్ట్ర ప్రభుత్వం చేసిన తన తప్పును సరిదిద్దుకుంటూ రద్దు చేసిన అర్హులైన వికలాంగుల పింఛన్లు అన్నిటిని పునరుద్ధరించే విధం గా చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని పక్షంలో రాష్ట్ర ప్రభుత్వాని కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు జరుగుతాయని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్,రామాంజనేయులు, సత్తార్,ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు రామ్ దాస్, భాషా, నారాయణ,మస్తాన్,నాగార్జున,గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని మోసం చేసి దొంగసాటుగా కొనసాగుతున్న అర్ఐ లు.

**దొంగ హాజరు వేస్తున్న ఆర్ఐలు ఎవరు.**

**ఈ ఆర్ ఐ లను కొనసాగించడం వల్ల, తాసిల్దార్లకు ఏదైనా ఆర్థిక లాభం సమకూరుతుందా.**

**భీమవరం ఆగష్టు 25 ప్రజాజ్యోతి ప్రతినిధి :** పశ్చిమగోదావరి జిల్లాలోని పేరు చెప్పడానికి ప్రస్తుతానికి వీలు కుదరని రెండు తాసిల్దార్ కార్యాలయాల్లో వైయస్సార్సీపి ప్రభుత్వం పరిపాలన సమయంలో ఈ రెండు తాసిల్దార్ కార్యాలయాల్లో చక్రం తిప్పిన ఆర్ఐ లు ( రెవెన్యూ ఇన్స్పెక్టర్స్ )ను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సామాజిక బదిలీల్లో భాగంగా ప్రస్తుతానికి వారు పని చేస్తున్న మండలం నుంచి వేరొక మండలానికి బదిలీ చేశారు. ఇంతవరకు బాగానే ఉంది.బదిలీ అయినా ఆర్ ఐ లు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో పనిచేసిన మండలాల నుంచి వారు బదిలీ అయిన మండలానికి వెళ్లకుండా ప్రస్తుత కూటమి ప్రభుత్వాన్ని మోసం చేస్తూ వారు దొంగ హాజరు వేసి అంటే వారు పనిచేస్తున్న తాసిల్దార్ కార్యాలయాల్లో కాకుండా ఇక్కడ వేరొక మండలం ఆర్ ఐ గా, అక్కడ ఆర్ ఐ ఇక్కడ మండలంలో పనిచేస్తున్నట్టుగా హాజరవిస్తూ ప్రభుత్వాన్ని మోసం చేస్తూ జీతాలు తీసుకుంటున్నారు.అంతేకాకుండా ప్రజలకు సంబంధించిన పత్రాలపై వీరు సంతకాలు చేయడంలో జాప్యం చేస్తూ ఈ ఆర్ ఐ లకు వీలు కుదిరినప్పుడు మాత్రమే దొంగ చాటుగా చీకటి సమయంలో వీరు బదిలీ అయినా సంబంధిత తాసిల్దార్ కార్యాలయాలకు వెళ్లి సంతకాలు చేస్తూ ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారు.అసలు ఇంత అన్యాయం అక్రమంగా దొంగ చాటుగా కొనసాగుతున్న ఈ అర్ ఐ లను సమర్ధించవలసిన అవసరం ఆయా మండలాలకు సంబంధించిన తాసిల్దారులకు ఏముంది, ఈ ఆర్ఐ ల వలన ఏమైనా ఆర్థిక లాభం తాసిల్దారులకు సమకూడుతుందా, లేదా స్థానిక ప్రజాప్రతినిధులకు ఏదైనా ఉపయోగం ఉందా ఈ ఆర్ఐ ల వెనుక ఉన్నది ఎవరు, ఈ రెవెన్యూ ఇన్స్పెక్టర్ల పేర్లు ఏమిటి, ఆ మండలాలు పేర్లు, తాసిల్దారుల పేర్లు,అర్ఐ ల ఫోటోలు పూర్తి వివరాలతో కూడిన వార్త అతి త్వరలోనే ప్రజల ముందుకు తీసుకు వస్తున్నాం.



## రాయచోటిలో విజిలెన్స్ అధికారుల దాడులు



**రాయచోటి ఆగస్టు 25 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా, రాయచోటిలో విజిలెన్స్ అధికారులు ఎరువుల దుకాణాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులు కడప స్టేట్ అసిస్టెంట్ కమిషనర్ బాబు మోసెస్ బృందం, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి సోమవారం రాయచోటిలోని రైతు సేవా కేంద్రాలు, ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీలర్లు యూరియా, ఎరువుల విక్రయాల్లో అక్రమాలకు పాల్పడితే 6ఏ కేసులు నమోదు చేసి, లైసెన్స్ రద్దు చేయడమే కాకుండా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.ద

## పాతపట్నం హెడ్ కానిస్టేబుల్ అన్నెపు వైకుంఠ రావు అనారోగ్యంతో మృతి..



**పాతపట్నం ఆగస్టు 25 ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేస్తున్న అన్నెపు వైకుంఠ రావు అనారోగ్యం కారణంగా సోమవారం ఉదయం 10.30గంటలకు మరణించారు, ఆయన మృతి పట్ల సి.ఐ, వి.రామారావు, ఎస్.ఐ, బి.లావణ్య, పోలీస్ సిబ్బంది, ఆయన ఆత్మ కు శాంతి చేకూరాలని, దేవుని ప్రార్థిస్తూ, ఆ కుటుంబం కు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

## పాతపట్నంలో ట్రైన్ ఢీకొని గొర్రెలు మేకలు మృతి..



**పాతపట్నం ఆగస్టు 25 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం రైల్వే స్టేషన్ ముందు రాజ్యరాణి ఎక్స్ప్రెస్ ఢీకొని రెండు మేకలు, రెండు గొర్రెలు మృతి.. మరికొన్నిటికి గాయాలు మేకల కాపరిపై కేసు నమోదు చేయాలని ఆదేశించిన రైల్వే అధికారులు.

## రేషన్ పంపిణీలో మరింత పారదర్శకత

- స్మార్ట్ రైస్ కార్డులతో లబ్ధిదారులకు మరింత ప్రయోజనకరం
- అవినీతి ,అక్రమాలను నియంత్రించేలా కూటమి చర్యలు
- టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** రేషన్ పంపిణీ లో మరింత పారదర్శకతను పెంచుతూ కూటమి ప్రభుత్వం ఎటువంటి అవినీతికి తావు లేకుండా చర్యలు చేపడుతుందని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డులను టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ ఆధ్వర్యంలో పొందూరు మండల కేంద్రంలో నాలుగు డిపో లు కలిసి స్మార్ట్ రైస్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిగిల పల్లి రామ్మోహన్ మాట్లాడుతూ ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళిన రేషన్ కార్డుదారులు ఈ స్మార్ట్ రైస్ కార్డులతో ఎక్కడ నుండి అయినా కార్డు స్కాన్ చేయించుకుని రేషన్ పొందవచ్చునని సూచించారు. వీటి ద్వారా రేషన్ షాపుల్లో రద్దీ తగ్గి లబ్ధిదారులు ఎక్కువ సమయం వేచి ఉంచాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ,మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , ఎంపీటీసీ 2 అనకాపల్లి వాణి ,పంచాయితీ ఈ. ఓ మోహన్ బాబు , వి ఆర్వో ఈశ్వర రావు , మాజీ పట్టణ పార్టీ అధ్యక్షులు మద్దిల శ్రీనివాస రావు , దండా మురళీ, ,మొకర సత్యన్నారాయణ , కాలెపు శ్రీనివాస రావు ,కుమిలి రాజేష్,కూటమి నాయకులు ,రేషన్ కార్డు దారులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను ఘర్షణలకు తావులేకుండా నిర్వహించు కోవాలి

**పత్తికొండ రూలర్ పులి శేఖర్**


**జొన్నగిరి ఎస్సై ఎన్ సి, మల్లికార్జున**



**ప్రజా జ్యోతి తుగ్గలి** ఈ నెల 27న జరగనున్న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా వినాయక ప్రతిమలు మరియు నిమజ్జనంలను శాంతియుతంగా ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ ఎస్సై ఎన్ సి, మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలందరూ గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా ఎటువంటి అల్లర్లు, ఘర్షణలకు తావులేకుండా నిర్వహించు కోవాలని వారు తెలిపారు. జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధి లో ఉన్నటువంటి పీస్ కమిటీ సభ్యులతో జొన్నగిరి పోలీస్ స్టేషన్ నందు ఈరోజు సమావేశం ఏర్పాటు చేశారు సమావేశంలో పీస్ కమిటీ లోని సభ్యులు కూడా పండుగ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారి వారి సలహాలను తెలిపినారు. ఇప్పటికే పోలీసు శాఖ జారీ చేసిన నియమ నిబంధనలు తూచా తప్పకుండా పాటించి పోలీసు శాఖకు ప్రజలందరూ సహకరించాలని పత్తికొండ రూరల్ సీఐ పులి శేఖర్ ఎస్సై ఎన్ సి ,మల్లికార్జున గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు.

# అయ్యా...ఫించన్ పునరుద్ధరించండి

- అర్హత ఉన్న దివ్యాంగునికి అందని ఫించన్
- గత మూడేళ్లుగా ఫించన్ అందక తండ్యాం వాసి ఆవేదన
- టిడిపి పార్టీకి చెందిన వారనే నెపంతో గత ప్రభుత్వంలో అన్యాయంగా తొలగించిన ఫించన్
- అర్హులైన తనకు ఫించన్ అందించాలటూ వినతి


Government of Andhra Pradesh
CERTIFICATE FOR PERSON WITH DISABILITY
Medical Board: Rajiv Gandhi Institute of Medical Science, Srikakulam
ID No. of Person with Disability: 01018090140612001
Date of Issue: 14/04/2011
This is certified that Shri Mekaa Naveen Kumaar, S/o Naaraayanaraavu, Male, age 24 years, Botlapeta Habitation, Thandyam Village, Ponduru Mandal, Srikakulam District, is suffering from Permanent disability of the following category:- Mental Retardation (Profound). IQ= 5(Five)
Cause of Disability : Congenital,Birthinjury. M.R WITH CEREBRAL PLASY.
Percentage of disability in his case is 100% (Hundred percent).
Identification Marks of Person with Disability: a)A Mole On The Left Finger. b)A Mole On The Left Finger
Signature/Thumb impression of Person with Disability
Signature Dr. S V B GUPTA Designation: ASST PROF PSYCHIATRY Regn.No : 35017
Signature Dr. G R MALLIKARJUN Designation: SENIOR RESIDENT PSYCHIAT Regn.No : 18266
Signature Dr. T V RAMANARAO Designation: R.M.O Regn.No : 14659
Note: This is not valid for Medico-Legal cases.



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** అర్హులైన లబ్ధిదారులను ఫించన్లు జాబితా నుండి తొలగించి గత ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసింది. ఇందులో భాగంగా పొందూరు మండలం తండ్యం గ్రామానికి చెందిన దివ్యాంగుడు మేకా నవీన్ కుమార్ గత మూడేళ్లుగా ఫించన్ అందక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత కొన్నేళ్లుగా దివ్యాంగ పింఛను అందుకుంటున్నప్పటికీ తెలుగుదేశం పార్టీకి చెందిన కుటుంబం అనే నెపంతో గత ప్రభుత్వం అన్యాయంగా తనను పింఛను జాబితా నుండి తొలగించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం కలెక్టర్ గ్రీవెన్స్ లో వినతి సమర్పించారు.ఎదుటి వ్యక్తి సహాయం లేకుండా ఏ పని చేయలేని తనకు 90 శాతం వైకల్యం ఉన్నట్లు సదరు ధృవీకరణ పత్రం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తన ఫించన్ ను పునరుద్ధరించాలని ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా హౌస్ మ్యాపింగ్ హెూల్డ్ సర్వేలో విడి విడిగా చూపించిన కారణంగా నా ఫించన్ తొలగించడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో దొంగ సర్టిఫికెట్లతో పెన్షన్ తీసుకున్న వాళ్ళని అనర్హులుగా గుర్తించి తొలగించడంతో గగ్గోలు పెడుతున్నారని అన్నారు. అటువంటి గత ప్రభుత్వం ఎదుటి వ్యక్తి సహాయంతోనే ఏ పనిని అయిన చేయగలిగే తన ఫించన్ తొలగించడం ఎంతవరకు సబబు అని వాపోయారు. ప్రభుత్వం దయతలచి తన ఫించన్ ను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

# ధవళ పేట గ్రామ పంచాయతీకి రెవెన్యూ హెూదా కల్పించాలి

- ఆర్థిక , సామాజిక వసతులు లేక గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం
- మాజీ సర్పంచ్ , విజయనగరం పార్లమెంటరీ బీసీ సెల్ అధికార ప్రతినిధి కంచరాన సూరన్న నాయుడు



**శ్రీకాకుళం , ప్రజా జ్యోతి న్యూస్ :** జి సిగడాం మండలం దవళ పేట గ్రామ పంచాయతీకి రెవెన్యూ హెూదా కల్పించాలని మాజీ సర్పంచ్ , విజయనగరం పార్లమెంట్ బీసీ కమిటీ అధికార ప్రతినిధి కంచరాన సూరన్న నాయుడు డిమాండ్ చేశారు. ఈ మేరకు పలువురు గ్రామస్తులతో కలిసి సోమవారం నాడు ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు , ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు , జిల్లా కలెక్టర్ లను కలిసి తమ సమస్య పై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంతవురిటి గ్రామం నుండి దవళ పేట గ్రామాన్ని వేరు చేస్తూ గత 36 ఏళ్ల క్రిందట గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేశారు. కానీ నాటి నేటి వరకు రెవెన్యూ గా విభజించలేదన్నారు. దీంతో ఇప్పటి వరకు సంతవురిటి రెవెన్యూ గానే కొనసాగుతుందని దీనివలన గ్రామ పంచాయతీ కు ఎటువంటి ఆర్థిక , సామాజిక వసతులు లేక పంచాయతీ అభివృద్ధి , సౌకర్యాలకు ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని తెలిపారు. 2002 లో దవళ పేట గ్రామ పంచాయతీకి రెవెన్యూ విలేజ్ గా ప్రకటిస్తూ నోటిఫికేషన్ జారీ చేసినప్పటికీ గ్రామ పంచాయతీని ఇంతవరకు ఎవరూ గ్రామ పంచాయతీగా గుర్తించకపోవడం బాధాకరమన్నారు. తమ సమస్య పై దృష్టి సారించి దవళ పేట గ్రామ వినచయితీకి రెవెన్యూ ప్రతిపత్తి కల్పించి ,గ్రామ అభివృద్ధికి అవకాశం కల్పించాలని కోరారు.

# అధికారులు రేషన్ డీలర్లు ప్రజలు మన్ననలు పొందేలా పనిచేయాలి.





## ఆచంట నియోజకవర్గం లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ.

**పోడూరు, ఆగస్టు 25,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** అధికారులు. రేషన్ డీలర్లు ప్రజలు మన్ననలు పొందేలా పనిచేయాలని మాజీ మంత్రి ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం లోని ఆచంట, పెనుగొండ పెనుమంట్ర పోడూరు గ్రామాలలో గ్రామ సచివాలయాల వద్ద నూతన స్మార్ట్ రేషన్ కార్డులను సోమవారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ పంపిణీలో పారదర్శకత, ఇబ్బందులు తొలగించేందుకు గాను అధునాతన టెక్నాలజీతో కూడిన స్మార్ట్ కార్డులు పంపిణీ చేసిందని అన్నారు. సచివాలయ సిబ్బంది సకాలంలో లబ్ధిదారులకు క్యూ ఆర్ కోడ్ తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులు ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయాలని అన్నారు. ప్రభుత్వం వివిధ పథకాలతో పాటు రేషన్ కార్డులు కూడా మహిళల పేరుతోనే జారీ చేసిందని మహిళలకు కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తుందన్నారు. ప్రభుత్వం రేషన్ పంపిణీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహిస్తుందని రేషన్ పంపిణీలో అక్రమాలకు పాల్పడితే వారిపై చర్యలు తప్పవని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు, సామాజిక పింఛన్ల పెంపు, తల్లికి వందనం, మహిళలకు స్త్రీ శక్తి పథకం అన్నదాత సుఖీభవ పథకాలు దిగ్విజయంగా అమలు చేశామని సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్టు అని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో నాసిరకం మద్యం సరఫరా చేసి వారి ఆరోగ్యాలను నాశనం చేసిందని ప్రస్తుతం కూడా వైసిపి ప్రభుత్వం కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని ప్రజలు గ్రహించాలని, అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. క్యూ ఆర్ కోడ్ తో రేషన్ కార్డులు పంపిణీ చేయడం పట్ల పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కొన్ని సచివాలయాల్లో సిబ్బంది కొరత ఉందని త్వరలోనే కొరతను భర్తీ చేస్తామని అన్నారు. ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు ఇచ్చి ఆయా కుటుంబాలలో వెలుగులు నింపిందని అన్నారు. నియోజకవర్గం లో కొన్ని టెక్నికల్ సమస్యల వల్ల కొంతమందికి కార్డులు రాలేదని త్వరలోనే వారికి కూడా కార్డులు పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లు, ఎంపిపి, తాహసిల్దార్ , ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు,కూటమి నాయకులు పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# పంచాయతీ పరిధిలో ఉన్న చెరువు పేరు మార్చాలి

- చెరువు పేరు అసభ్యకరంగా ఉండటంతో చాలా ఇబ్బందిగా ఉంది
- ఈ విషయంపై ఎమ్మెల్యే ఎన్.ఈ.ఆర్ కు వినతిపత్రం అందజేసిన మాజీ సర్పంచ్ కంచరాన సూరన్న నాయుడు



**జి సిగడాం , ప్రజా జ్యోతి న్యూస్ :** జి సిగడాం మండలం దవళ పేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న చెరువు పేరు లంజల బందగా ఉందని ,దీంతో ఆ చెరువు పేరు పలికేందుకు అసభ్యకరంగా ఉందని ఈ మేరకు మాజీ సర్పంచ్, విజయనగరం పార్లమెంటరీ బీసీ సెల్ అధికార ప్రతినిధి కంచరాన సూరన్న నాయుడు ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూరన్న నాయుడు మాట్లాడుతూ గ్రామస్తులు అందరూ చెరువు పేరు పలికేందుకు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పూర్వం నుండి ఈ చెరువులో కంచమ్మలు అను పేరుగల పేరంటాల రాతి బొమ్మలు ఉన్నాయన్నారు. ఈ పేరంటాలకు పూర్వం నుండి గ్రామస్తులు ముగ్రాటలు , ప్రత్యేక పూజలు చేస్తుంటారని తెలిపారు. కావున సదరు చెరువు పేరును కంచమ్మల బందగా మార్చాలని కోరారు.

# విశ్వహిందూ పరిషత్ కి 61 సంవత్సరాలు పూర్తి.



**పోడూరు,ఆగస్టు 25,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పశ్చిమగోదావరి జిల్లా యలమంచిలి మండలం విశ్వహిందూ పరిషత్ కి 61 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విశ్వహిందూ పరిషత్ స్థాపన దివస్ కార్యక్రమాన్ని మేడపాడు వెంకాయమ్మ గుడి వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశ్వ హిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి అడ్డాల సూరిబాబు పాల్గొన్నారు. ఈ సమావేశంలో విశ్వ హిందూ పరిషత్ ఆవిర్భావం గురించి ఈ 61 సంవత్సరాలలో విశ్వహిందూ పరిషత్ సాధించిన విజయాల గురించి చెప్తూ హిందూ యువత ఆదర్శప్రాయంగా గణేష్ వినాయక చవితి ఉత్సవాలను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రఖండ విశ్వ హిందూ పరిషత్ ప్రఖండ కార్యదర్శి అప్పన రాంబాబు, అర్చక పురోహిత సంయోజక అజయ్ నారాయణ, బజరంగ్దళ్ ప్రఖండ సంయోజక్ వినుకొండ శివ, సాహసంయోజక్ అనిశెట్టి నరేష్, బలోపాసన ప్రముఖ గుబ్బల బాబ్జి సాప్తహిక్ మిలన్ ప్రముఖ బొలిశెట్టి శివ సూర్య, బజరంగ్దళ్ ప్రముఖ దివి ప్రకాష్ మరియు బజరంగ్దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే మరియు ఆర్డీవో





**తాళ్లపూడి, ఆగస్టు25, ప్రజాజ్యోతి న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం అందించిన క్యూఆర కోడ్ ఆధారిత నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని తాళ్లపూడి మం డలం తాళ్లపూడి గ్రామంలో ఆర్డీవో రాణి సుస్మిత తో కలిసి ప్రారంభించిన కొవ్వూరు నియో జకవర్గశాసన సభ్యులు ముప్పిడి. వెంకటేశ్వరరావు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం ఒక్కొక్క హామీని నెరవేర్చుకుంటూ వస్తుందని అని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వలన రాష్ట్రా నికి తీవ్రనష్టం జరిగిందన్నారు. అవన్నీ అధిగమించి అభివృద్ధి సంక్షేమంరెండూ కూడా బ్యాలె న్స్ చేసుకుని ప్రజలకు కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించడం జరుగుతుందన్నారు .ప్రభుత్వం ప్రతి ష్టాత్మంగా చేపట్టిన ఈ స్మార్ట్ రేషన్ కార్డు వలన రేషన్ సరఫరాలో అవి నీతి, అక్రమాలను నియంత్రిం చేందుకు ప్రక్రియలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు దశ ల్లో క్యూఆర్ కోడ్ తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు ఈ కార్డుతో రాష్ట్రం లో ఎక్కడై నా రేషన్ సరుకులు సులభం గా పొందవచ్చునని రేషన్ షాపుల్లో రద్దీ తగ్గి. సరు కుల పంపిణీ వేగంగా, సజావు గా జరిగి ఈ కార్డుల వల్ల సరఫ రా వ్యవస్థ వేగవంతం కావడ మే కాకుండా, మోసాలకు అడ్డు కట్ట పడుతుందని లబ్ధి దారుల కు రావాల్సిన సరుకులు ఇత రులకు చేరకుండా నిరోధించ డానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ. సుబ్బరాయచౌదరి ,తహసిల్దార్ లక్ష్మీలావణ్య, ఎంపీడీవోవేణుగోపాల్ రెడ్డి, సర్పంచ్ నక్కా.అను రాధ టిడిపి మండల అధ్యక్షు డు నామన.పరమేశ్వరరావు, కొటారు .వెంకట్రావు, కైగాల శ్రీనివాస్, బిజెపి మండలఅధ్య క్షుడు ఇందుగుల. రామకృష్ణ సొసైటీ అధ్యక్షుడు అనపర్తి ప్రసాద్, కొప్పాక. కొట్నీస్, సిద్దా. దుర్గారావు,కొప్పాక. జవహర్, తిగిరిపల్లి.గోపి ,కడలి. కిరణ్ కూటమి నాయకులు అధికారు లు తదితరులు పాల్గొన్నారు

# గుర్తు తెలియని వాహనం ఢీ కొని భార్యా భర్తలు మృతి



**జి సిగడాం,ప్రజా జ్యోతి న్యూస్ :** గుర్తు తెలియని వాహనం ఢీ కొని భార్యా భర్తలు మృతి చెందిన ఘటన జి సిగడాం ,పొందూరు మండలాల పరిధిలో గల పాత బస్టాండ్ సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే బిక్షాటన చేసుకునే ఈ ఇరువురు భార్యభర్తలు వేకువజామున బైరుభూమికి వెళ్ళే సమయంలో కళ్ళు కనబడని భాగ్యలక్ష్మీ ను గుర్తు తెలియని వాహనం బలంగా ఢీ కొట్టింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందడం తో ఆమె భర్త బలగ భగవతి రావు సొమ్మసిల్లి అక్కడే మృతి చెందినట్లు సమాచారం. ఈ విషయం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జి సిగడాం ఎస్. ఐ మధుసూదన రావు తెలిపారు.

# మట్టి వినాయకుడిని పూజించడమే పర్యావరణ హితం

- పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి
- ఆడపిల్ల సేవా సొసైటి ఫౌండర్ మడ్డి లావణ్య
- విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాల తయారీ పోటీలు




**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** వినాయక చవితి పండుగలో మట్టి విగ్రహాలను వినియోగించడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు చేసిన వారమవుతామని ఆడపిల్ల సేవా సొసైటి ఫౌండర్ మడ్డి లావణ్య అన్నారు. సోమవారం నాడు ఆడపిల్ల సేవా సొసైటి ఆధ్వర్యంలో పొందూరు మండల కేంద్రంలో మానసవేణి స్కూల్ విద్యార్థులకు మట్టి వినాయక విగ్రహాల తయారీ పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు తరగతి విభాగాల ఆధారంగా ప్రథమ ,ద్వితీయ ,తృతీయ స్థానంలో నగదు రూపంలో బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యార్థులలో అవగాహన కల్పించడానికి మట్టి వినాయక విగ్రహాల తయారీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కలిగే కాలుష్యాన్ని తగ్గించి , మట్టి వినాయక విగ్రహాల ప్రాముఖ్యతను ప్రతీ ఒక్కరికీ తెలియజేయడమే తమ ఉద్దేశ్యమన్నారు . ఈ కార్యక్రమంలో మానసవేణి పాఠశాల ప్రిన్సిపాల్ కుమార్ , సిబ్బంది , విద్యార్థులు పాల్గొన్నారు.

# క్యూఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ.

**మండలానికి 20429 స్మార్ట్ రేషన్ కార్డులు.**

**ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు పితాని సత్యనారాయణ చేతుల మీదుగా పంపిణి.**



**పోడూరు, ఆగస్టు25,ప్రజాజ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్).** పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలంలో కొంతమందికి కార్డుదారు లకు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ చేతులమీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆచంట నియోజకవర్గం పరిధిలో పోడూరు మండల సంబంధించి 8 గ్రామాలకు 10 215, పాలకొల్లు నియోజకవర్గ పరిధిలోని 8 గ్రామాలకు 10214 మొత్తం కలిపి పోడూరు మండలానికి 20 429 స్మార్ట్ రేషన్ కార్డులు వచ్చినట్లు పోడూరు తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు కార్డుదారులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ సూపర్ హిట్ మహిళలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తెలుగుదేశం పార్టీకి మాత్రమే ఏ ఎన్నికల్లో అయినా ఓటు అడిగే హక్కు ఉంది





- ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

**గుంతకల్లు ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయినాయని, సూపర్ సిక్స్ పథకాల అమలు పట్ల ప్రజలు సంతోష´పడుతున్నారని, రాష్ట్రంలో మహిళలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తెలుగు దేశం పార్టీకి,మాత్రమే ఏ ఎన్నికల్లో అయినా ఓటు అడిగే హక్కు ఉందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అన్నారు.సూపర్ సిక్స్ పథకంలో భాగమైన మహిళలకు స్రీ శక్తి ఉచిత బస్సు పథకం విజయోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని పొట్టి శ్రీరాములు సర్కిల్లో ఏర్పాటుచేసిన బహిరంగ సభకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సభలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ నిద్ర లేచింది మహిళా లోకం అనే విధంగా గుంతకల్లు నడి సెంటర్ మహిళలు వచ్చి సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ సంఘీభావం తెలపడం సంతోషంగా ఉందని, స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలు రాష్ట్రంలో ఏ మూల వరకు అయినా ఒక్క ఆధార్ కార్డుతో ఉచితం గా బస్సు ప్రయాణం చేయవ చ్చు,రాష్ట్రంలో పేదలే కాకుండా ప్రభుత్వ ఉద్యోగుల కు,విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణం ఒక వరం.రాష్ట్రం మొత్తం ఐదు రకాల 8000 బస్సులు కేటాయించి నెలకు 162 కోట్లు సంవత్సరానికి ?2000 కోట్లు ప్రభుత్వం ఈ పథకానికి ఖర్చు చేస్తుందని, మహిళా పక్షపాతి మా తెలుగుదేశం పార్టీ డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలకు రుణాలు అందించి స్వయంకృ షితో ఎదగాలని ఉచిత కుట్టుమిషన్ల శిక్షణతో పాటు ఉచిత మిషన్లు అందజేస్తుంది. సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించింద ని,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రతి ఇంటికి పెద్ద కొడుకుల తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి 13 వేల రూపాయలు అందేలా దిగ్విజయంగా అమలు చేశారు.గత ప్రభుత్వంలో ఇంట్లో ఒకరికి మాత్రమే అందించేవారు.తల్లికి వందనం అమలుకు ఆరు నెలలు ఆల స్యం అయితేనే నీకు 15000 నీకు 15000 నీకు 15000 అని వెటకారం చేసిన వైసిపి నాయకుల నోరు మూసుకు నేలా తల్లికి వందనం పథకం కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికి అందించాం.తమ్ముడు గుమ్మనూరు నారాయణ స్వామి శుభోదయం కార్యక్రమంలో గుంతకల్లు పట్టణంలో ప్రతి వార్డు పర్యవేక్షించినప్పుడు మున్సి పాలిటీ అభివృద్ధికి డ్రైనేజీ త్రాగునీరు సిసి రోడ్ల కోసం 67 కోట్లు కావాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దగ్గరకు మెమోరాండం అందించగా 42 కోట్లు మంజూరు చేసిన ఘనత మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ది. జిల్లాలో ఏడు నియోజకవర్గా లకు గాను 700 కోట్లు మంజూరు అయితే కేవలం గుంతకల్లు నియోజకవర్గానికి 300 కోట్లు మంజూరు చేశారు. అది గుంతకల్లు నియోజకవర్గం పై మన ముఖ్యమంత్రి చంద్రబాబు కి ఉన్న ప్రేమ.ఓ సంవత్సరకాలంలో ధర్మవరం గేటు,కసాపురం బ్రిడ్జిని ప్రక్షాళన చేసి పట్టణ ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు లేకుండా పరిష్కరిస్తానని,అర్హత ఉండి పింఛన్ తొలగిపోయిన వారు ఎంపీడీవో ని కలిసి మళ్లీ అప్లై చేసుకోవచ్చు.నాడు వికలాంగులను భారంగా చూస్తే,నేడు వికలాంగులు కూటమి ప్రభుత్వం పెంచిన పింఛన్ తో గౌరవప్రదంగా కుటుంబానికి ఆసరాగా అయ్యారని, వృద్ధులకు వితంతువులకు 4000, వికలాంగులకు 6000,కిడ్నీ పేషెంట్లకు 10000,మంచానికి పరిమితమైన దివ్యాంగులకు 15000 ఏ రాష్ట్రంలో అందించి న విధంగా మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం అమలు చేస్తుందని,గత వైసిపి ప్రభుత్వం లో మేల్ల కన్ను ఉన్న వారు కూడా వికలాంగులు అని పింఛన్లు చేయించుకున్నా రని, అలాంటి అర్హత లేని వారిని మాత్రమే పింఛన్ తొలగిస్తారని, నిజంగా అర్హత ఉన్న వారికి కచ్చితంగా వికలాంగుల పింఛన్ యధావిధిగా అందుతుందని అర్హత ఉన్నవారు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. రైతన్నలకు వారి బాగు కోసం పంట పెట్టుబడి కోసం మొదటి విడతగా నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో 7 వేల రూపాయ లు జమ చేసింది కూటమి ప్రభుత్వం మూడు విడతల్లో 20 వేల రూపాయలు ప్రతి రైతన్నకు అందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుమ్మనూరు నారాయణస్వామి కూటమి మహిళా మణులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,తాసిల్దార్ రమాదేవి,మెప్మా అధికారులు, ఆర్పీలు మరియు కూటమి ప్రభుత్వ మహిళా నాయకు రాళ్లు,మహిళా మణులు డాక్టర్ పత్తి హిమబిందు,వన గొంది.విజయలక్ష్మి,అంజలీదేవి, జనసేన మహిళలు,మరియు కూటమి నాయకులు జనసేన మణికంఠ, టిడిపి నాయకులు కేసి హరి,తలారి మస్తానప్ప, టిడిపి పట్టణ అధ్యక్షులు గుణశేఖర్, మండల అధ్యక్షులు రామన్న చౌదరి, కూటమి ప్రభుత్వ ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఎస్బిఐ ప్రమాద బీమా ని చెల్లించి మీ కుటుంబానికి అండగా నిలవండి

. బ్రాంచ్ మేనేజర్ ఎన్.లక్ష్మీనారాయణ



**తాళ్లపూడి, ఆగస్టు25,ప్రజాజ్యోతి న్యూస్** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో ఉన్న ఖాతాదారుల గురించి ఆలోచించి ఎస్బిఐ ఒక గొప్ప ఆలోచనతో ప్రమాద బీమా ను తీసుకురావడం జరిగిందని ప్రక్కిలంక ఎస్బిఐ మేనేజర్ ఎన్. లక్ష్మీనారాయణ తెలి పారు బ్యాంకు లో ఖాతా ఉండి 18 సంవత్సరాల నుండి 65 సంవత్సరాల లోపుఉన్నవారు దీనికి అర్హులని వారు సంవత్స రానికి 1000 రూపాయలు చెల్లిస్తే 20లక్షలు, అదే 2000 రూపాయలు చెల్లిస్తే 40 లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తుం దన్నారు. భీమా తీసుకున్న తర్వాత ప్రమాదవశాత్తు ఖాతాదారుడికిఅనుకోనిసంఘటన జరిగి మరణిస్తే ఆ మొత్తం సొమ్మునునేరుగా ఆ కుటుంబా నికి ఇవ్వడం జరుగుతుందని. తద్వారా ఆ సొమ్ము ఆ కుటుంబానికి ఎంతో ఆసరా గాఉప యోగపడుతుందని కావున ఖాతాదారులందరూబ్రాంచ్ లో గాని ఎస్బిఐ యోనో లో గాని ఈ ప్రమాద బీమా ను తీసుకు నే అవకాశం ఉందన్నా రు. ఈ బీమా చెల్లించడానికి ఆఖరి తేదీ అంటూ ఏమీ లేదని బ్యాంకు పని దినాల్లో ఎప్పు డైనా వచ్చి చెల్లించవచ్చునని తెలిపారు

## మట్టి గణపతి ప్రతిమలపంపిణీ




**తాళ్లపూడి,ఆగస్టు25, ప్రజాజ్యోతి న్యూస్** వినాయక చవితి అందరూ సంతోషంగా చేసుకోవాలని, గణేశుని ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆశిస్తూ తాళ్లపూడి లోని శ్రీ విజేత హై స్కూల్ యాజమాన్యం విద్యార్థులకు పర్యావరణ గణపతి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు డా జొన్నకూటి ప్రమోద్ విద్యార్థులకు వినాయక చవితి ప్రాశక్తిని వివరిస్తూ, మట్టి విగ్రహాలతో పూజ చేయాలని తద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ అవుతుందని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ ఇంచార్జ్ కె కరుణ, ఉపాధ్యాయులు ఆలీ, కరిష్మా, గంగారత్నం, సలోమి, మేరీ కిరణ్మయి, చంద్ర మాలిక, విజయ రాజు, వర్ధన్ రాజు, వెంకట్, చంద్రిక పాల్గొన్నారు

# 25/08/25 తేదీ సోమవారం నాడు నెల్లూరు కలెక్టరేట్ లో దివ్యాంగుల పెన్షన్ల తొలగింపు.






. అన్యాయం అంటూ.. దివ్యాంగుల పట్ల కూటమి ప్రభుత్వ కర్కశత్వం నశించాలంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివ్యాంగులు.. నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా దివ్యాంగులు కలెక్టరేట్ ఆవరణలో.. దివ్యాంగుల పట్ల ప్రభుత్వ వైఖరి.. సరికాదంటూ నినాదాలు చేశారు. అనంతరం వైఎస్ఆర్సిపి దివ్యాంగుల విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల నాగేంద్ర, జిల్లా అధ్యక్షులు చల్లా మోహన్.. . సుభాన్ భాష ,దివ్యాంగుల తో కలిసి కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం తొలగించిన దివ్యాంగుల పెన్షన్లను.. తక్షణమే పునరుద్ధరించేలా.. చర్యలు తీసుకోవాలని కలెక్టర్ గారిని కోరారు. దివ్యాంగుల సమస్యల పట్ల కూటమి ప్రభుత్వం.. చిన్న చూపు చూస్తుందని.. ఆవుల నాగేంద్ర మండిపడ్డారు. అపరిష్కృతంగా ఉన్న..దివ్యాంగుల సమస్యలను.. పరిష్కరించకుండా ఈ రోజు కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఒక లక్ష 80 వేల మంది దివ్యాంగుల పెన్షన్లు.. తొలగించి.. వారి బ్రతుకులు రోడ్డుపాలు చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దివ్యాంగుల సదరన్ సర్టిఫికెట్ల జారీ విషయంలో.. గత ఐదేళ్లలో ఏదైనా తప్పులు జరిగి ఉంటే.. న్యాయ విచారణ జరిపి.. చర్యలు తీసుకోవాలే.. 20 ఏళ్ల కిందట సదరన్ సర్టిఫికేట్లు పొందిన వారి.. పెన్షన్లు తొలగించడం అన్యాయం అన్నారు. ఇకనైనా ప్రభుత్వం దివ్యాంగుల సమస్యలు పట్ల మొద్దు నిద్ర వీడి.. రద్దు చేసిన దివ్యాంగుల పెన్షన్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

## జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**బాపట్ల ఆగస్టు 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి నిర్వహించారు. వివిధ కుటుంబ కలహాలు, ఆస్థి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక మోసాలు తదితర సమస్యలతో వచ్చిన 58 మంది అర్జీదారుల ఫిర్యాదులను ఎస్పీ స్వయంగా స్వీకరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్ణీత గడువులో చట్ట పరంగా శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. అర్జీలు పునరావృతం కాకుండా పూర్తిస్థాయిలో పరిష్కారం చూపాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ సీఐ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో వరల్డ్ ఎంటర్ప్రెన్యూర్షిప్ డే సందర్భంగా అవగాహన కార్యక్రమం






**రాయచోటి ఆగస్టు 25 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం నాడు కళాశాల ఈడీసీ విభాగపు ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాపారవేత్తల దినోత్సవం నుపురస్కరించుకుని ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, వ్యాపారవేత్తల పాత్ర దేశ ఆర్థికాభివృద్ధిలో కీలకమని, వారు కేవలం వ్యాపారాన్ని ముందుకు నడపడం మాత్రమే కాకుండా కొత్త అవకాశాలను సృష్టించి సమాజానికి ఉపాధి కల్పించే శక్తిగా నిలుస్తారని తెలిపారు. ఆధునిక యుగంలో స్టార్టప్‌లు, డిజిటల్ టెక్నాలజీలు, ఇన్నోవేషన్ ఆధారిత వ్యాపారాలు ప్రపంచ ఆర్థికవ్యవస్థలో విస్తృత స్థాయిలో మార్పులు తీసుకువస్తున్నాయని అన్నారు. "ప్రపంచ వ్యాపారవేత్తల దినోత్సవం" ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించాల్సిన అవసరం ఉందని, యువతలో ప్రతిఒక్కరూ వ్యాపార ఆలోచనతో ముందుకు సాగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ మాట్లాడుతూ వ్యాపారవేత్తలు కేవలం వ్యాపార రంగంలోనే కాకుండా సామాజిక వ్యాపారవేత్తల రూపంలో గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్యం, పర్యావరణ సంరక్షణ వంటి రంగాల్లోనూ విశేష సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. విజయవంతమైన వ్యాపారవేత్తల అనుభవాలు విన్న విద్యార్థులు భవిష్యత్తులో తమ స్వంత స్టార్టప్‌లు ప్రారంభించాలనే ఉత్సాహాన్ని వ్యక్తం చేశారు.

## రాగోలు బుజ్జి కుటుంబానికి పరామర్శ

- కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో శ్రీ సైన వీధికి చెందిన రాగోలు బుజ్జి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన మాజీ స్పీకర్, వైఎస్సార్సీపీ రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం సోమవారం నాడు బుజ్జి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్ , ఉప సర్పంచ్ అనకాపల్లి గోవింద్ , అల్లం శెట్టి గిరి , కూన రమణమ్మ , తుంగ పేట మాజీ సర్పంచ్ బొడ్డేపల్లి ప్రసాద్ పలువురు వైసిపి కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

# కేశాపురం హత్య కేసు ఛేదన నిందితుడు అరెస్ట్

**అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు**



**రాయచోటి ఆగస్టు 25 ప్రజా జ్యోతి** చిన్నమండెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న మహిళ హత్య కేసును పోలీసులు విజయవంతంగా చేధించారు. ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు సోమవారం మీడియా సమావేశంలో వెల్లడించారు. కేసు నమోదు: 2025 ఆగస్టు 18న కేశాపురం వీఆర్వో ఎర్రంపల్లి మనీలదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు, చిన్నమండెం మండలం దేవలంపేట రిజర్వ్ ఫారెస్ట్‌లోని ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో గుర్తు తెలియని మహిళ మృతి చెందినట్లు కేసు నమోదు చేశారు. మొదట .194 కింద అనుమానాస్పద మరణంగా నమోదు చేసిన ఈ కేసు, దర్యాప్తులో హత్యగా తేలింది. మృతురాలు: ముదిమడుగు శ్రీదేవి (వయసు 45), భర్త కృష్ణమూర్తి, సవరంపల్లి, స్వగ్రామం పొన్నెటిపాలెం, మదనపల్లె మండలం. నిందితుడు: గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు (వయసు 30), తండ్రి శివమల్లప్ప నాయుడు, నివాసం నాయనవారిపల్లె, మడితాడు పంచాయతీ, సుండుపల్లి మండలం. హత్యకు దారితీసిన కారణం: నిందితుడు మరియు మృతురాలు మధ్య కొంతకాలంగా సన్నిహితం ఉంది. నిందితుడు పలు సార్లు డబ్బు అడిగినా, మృతురాలు ఇవ్వలేదు. అదనంగా, గొడవలు వచ్చినప్పుడు మృతురాలు తమ సన్నిహితం గురించి బయట పెడతానని బెదిరించేది. ఈ విషయం బహిర్గతమైతే తన కుటుంబానికి అవమానం కలుగుతుందనే భయంతో, నిందితుడు ఆమెను హత్య చేయాలని పథకం వేసుకున్నాడు. హత్య విధానం: 04.08.2025న మృతురాలు నిందితుడికి ఫోన్ చేసి 05.08.2025న కలవాలని కోరింది. 05.08.2025న మృతురాలు బస్సులో గుర్రంకొండకు రాగా, నిందితుడు ఆమెను తన మోటార్‌సైకిల్‌పై తీసుకెళ్లాడు. మార్గమధ్యంలో ఒక పెట్రోల్ బంక్‌లో ఒక బాటిల్‌లో పెట్రోలు కొనుగోలు చేశాడు. ఉదయం 11:20 నుంచి 12:00 మధ్య అడవిలోకి తీసుకెళ్లి, చీరతో గొంతు నులిమి హత్య చేశాడు. అనంతరం మృతదేహంపై పెట్రోలు పోసి కాల్చివేశాడు. ఆమె బంగారు గొలుసును తీసుకుని, సుండుపల్లి కీర్తన ఫైనాన్స్ వద్ద రూ. 1,31,000/- కు ముట్టజెప్పి, డబ్బును ఖర్చు చేశాడు. అరెస్టు: పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్న సమయంలో, అతడు స్వచ్ఛందంగా గ్రామ రెవెన్యూ అధికారి గంగసాని శ్రీనివాసులుకు లొంగిపోయాడు. వీఆర్వో ఆయనను పోలీసులకు అప్పగించగా, 24.08.2025 సాయంత్రం 4:30 గంటలకు అధికారికంగా అరెస్టు చేశారు. ఎస్పీ గారి హెచ్చరిక: జిల్లా ప్రజలు ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా సంఘటనలు గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, నేరం చేసిన వారు చట్టం నుండి తప్పించుకోలేరని ఎస్పీ స్పష్టం చేశారు.

# బాధితులకు అండగా నిలవండి:

**పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ఆదేశాలు**




**రాయచోటి ఆగస్టు 25 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు స్వయంగా ఆలకించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. "బాధితుల సమస్యలను చట్టపరంగా, వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిన బాధ్యత ప్రతి పోలీసు అధికారిపై ఉందని పేర్కొన్నారు. ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడిన ఎస్పీ వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుల్లో ముఖ్యంగా.. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, కుటుంబ సభ్యుల వేధింపులు, భూ వివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్‌లైన్ మోసాలు, ప్రేమ పేరుతో మోసాలు లాంటివి ఉన్నాయి. ప్రతి ఫిర్యాదుపై తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ ద్వారా నేరుగా ఆదేశాలు జారీ చేశారు. "ఫిర్యాదుదారులకు న్యాయం చేయండి. బాధితులకు బాసటగా నిలవండి. చట్ట పరిమితుల్లో మానవీయంగా స్పందించండి" అని ఎస్పీ సూచించారు. తీసుకున్న చర్యలపై నివేదికను జిల్లా పోలీసు కార్యాలయానికి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, మరియు మహిళల ఫిర్యాదులకు ప్రాముఖ్యతనిస్తూ, సమగ్రంగా విచారణ జరిపి త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి స్వయంగా రాలేని ప్రజలు తమ ఫిర్యాదులను తమ స్థానిక పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయం లేదా సబ్ డివిజన్ కార్యాలయంలో ఇవ్వవచ్చని తెలిపారు. ఈ ఫిర్యాదులు కూడా ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో భాగంగానే పరిగణించబడతాయని ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు స్పష్టం చేశారు.

# బాలల దినోత్సవం లోగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ విగ్రహం ఏర్పాటు చేయాలి

**( ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 25** కర్నూలు నగరం లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహం ఈ బాలల దినోత్సవం లోగా నరసింహారెడ్డి నగర్ రైల్వే స్టేషన్ కూడలి లో ఏర్పాటు చేయవలసినదిగా జిల్లా కలెక్టర్ . రంజిత్ బాషా గారికి సునయన ఆడిటోరియం లో నిర్వహిస్తున్న స్పందన లో ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు సమరయోధుడిగా, తొలి ప్రధానమంత్రిగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు దేశ నిర్మాణంలో అపారమైన సేవలందించారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు బలమైన పునాది వేసి, విద్య, శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారతదేశాన్ని ముందుకు నడిపించారు. కర్నూలు నియోజకవర్గ ఇంచార్జి అనంత రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ కర్నూలు నగరానికి కూడా నెహ్రూ గారితో ప్రత్యేకమైన చారిత్రక అనుబంధం ఉంది. 1953లో ఆంధ్ర రాష్ట్రానికి తొలి రాజధానిగా కర్నూలు నిర్ణయించబడినప్పుడు నెహ్రూ గారు ఇక్కడికి విచ్చేసి రాష్ట్ర అభివృద్ధికి పునాది వేశారు. ఆ సమయంలో ఆయన ప్రసంగాలు ప్రజలకు స్ఫూర్తిని ఇచ్చాయి. అలాంటి మహనీయుడి విగ్రహం లేకపోవడం శోచనీయం. సలహాదారుడు . అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ కర్నూలు నగరం అభివృద్ధికి కేంద్రం కావడానికి నెహ్రూ గారి సహకారం ఎంతో ముఖ్యమైనది. అందువల్ల, కర్నూలు ప్రజలకు ఆయన చేసిన సేవలను గుర్తుచేస్తూ, యువతరానికి స్ఫూర్తి కలిగించడానికి అలాగే బాలల ప్రియమైన దేశ నాయకుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహాన్ని నగరంలోని నరసింహారెడ్డి నగర్ రైల్వే స్టేషన్ కూడలి లో ఏర్పాటు చేయవలసిందిగా మనవి చేయుచున్నాము. ఈ కార్యక్రమం లో బతుకన్నా, రేపల్లె ప్రతాప్ సిటీ ప్రెసిడెంట్, అనంత రాజేంద్ర ప్రసాద్ కర్నూలు నియోజకవర్గ ఇంచార్జి, అమరేందర్ రెడ్డి, .సోహైల్ మొదలగు వారు పాల్గొన్నారు.

# వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పలు గ్రామాల్లో సుడిగాలి పర్యటన





**కాకినాడ ఆగస్టు 25 ప్రజా జ్యోతి స్టాఫ్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్** పోతులూరు గ్రామంలో వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పలు గ్రామాల్లో పర్యటించి కార్యకర్తలతో సమావేశం అయ్యారు. కార్యకర్తలను ఉద్దేశించి గిరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లే బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసినట్టు ప్రచారం చేసి ప్రజలకు అందవలసిన పథకాలను అందకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. అలాగే పోతులూరు గ్రామానికి చెందిన కోలా పాపారావు భార్య ఇటీవల కాలంలో మరణించడంతో పాపారావు కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాడా సానుభూతిని తెలిపారు. చిన్న శంకర్లపూడి గ్రామానికి చెందిన ఎంపీటీసీ పిల్లా చిన్నా తల్లి మరణించడంతో చిన్నా కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. అదే గ్రామానికి చెందిన అడపా సూర్యనారాయణ ఇటీవల కాలంలో మరణించడంతో సూర్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి నాని, శెట్టి సత్తిబాబు, చక్కపల్లి నాగేశ్వరరావు, రేఖా కృష్ణార్జున, దాడిశెట్టి నూక పతి, దాడిశెట్టి చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్లో చదివిన విద్యార్థికి ఎంబీబీఎస్ మెడిసిన్ సీటు.


**సాధించిన దాదె పోగు కార్తీక్**



**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 25** కర్నూలు జిల్లా మండల కేంద్రమైన వెల్దుర్తి గ్రామము ఎస్సీ కాలనీ పేద కుటుంబానికి చెందిన దాదిపోగు కార్తీక్ బాబు వెల్దుర్తి శారద కాన్వెంట్లో ప్రాథమిక విద్య పూర్తి చేసి, ఉన్నత విద్య ఆరో తరగతి నుంచి వెల్దుర్తి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 10 వరకు ఎస్సీ హాస్టల్లో ఉంటూ చదివి, హెల్పింగ్ హాండ్స్ సొసైటీ సహాయంతో చిన్నటేకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపీసీ చదివి, డాక్టర్ కావాలన్నా లక్ష్యంతో, విజయవాడలోని ప్రవేట్ కాలేజీలో నీట్ పరీక్ష కొరకు కోచింగ్ తీసుకొని నీట్ పరీక్షలో మంచి ర్యాంక్ తెచ్చుకొని ,నేడు గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ కడపలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు. ఈ సందర్భంగా పలు ప్రజా సంఘాల వారు గ్రామ పెద్దలు మరియూ ప్రజలు దాది పోగు కార్తీక్ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ కాలేజీలలో చదివి ఎంబీబీఎస్ సీటు సాధించడం చాలా గొప్ప విషయం అని నేటి యువతకు విద్యార్థిని, విద్యార్థులకు దాది పోగు కార్తీక్ గొప్ప స్ఫూర్తి ప్రధాత అని కార్తీక్ బాబు కు చదవాలన్న పట్టుదల వుందని నిరంతరం కృషి చేశాడని ఆయన తల్లి దండ్రులు దాదెపోగు నవీన్ దంపతులు, ఆయనకు చదువు చెప్పిన గురువులు అభినందనీయులని వారికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.దేవుని ఆశీస్సులు మరియు కార్తీక్ స్వయం కృషితో గొప్ప వైద్యుడై ఎంతోమందికి సేవా చేయాలని కోరారు.

## పేపర్లో ఫోటోల కోసమే మున్సిపల్ కమిషనర్ మెయిన్ రోడ్లలో పనిచేస్తుంటారు:

**బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ గుర్రం సూర్యనారాయణ**



**గుంతకల్లు ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు మునిసిపల్ కమిసినర్ కు మెయిన్ రోడ్డు లో నిలబడి పని చేయిస్తూ, అను నిత్యం పేపర్లో ఫోటోలు వేయించు కొని తృప్తి పడుతాడు తప్పితే పట్టణంలోని మార్లు మూలను న్న కాలనీలలో 20 ఏళ్లయినా రోడ్లు లేవు కాలువలు లేవు, అందులోనూ ఎక్కువ టాక్స్ కట్టి వచ్చిన వారందరినీ బ్రతి మలాడి పిలుచుకువచ్చి శాలువలు కప్పి సత్కార్యాలు చేయడం తోనే సరిపోతోంది. అంతే తప్ప దశాబ్దాలు గడుస్తున్నా ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్నట్టుంది పట్టణంలోని కొన్ని వార్డుల పరిస్థితి,స్మార్ట్ సిటీ కింద కేంద్రం నిధులు ఏమయ్యాయో అంతా భ్రమ.మరి ఇప్పుడు తెలుగు దేశం ప్రభుత్వం వచ్చి ఒక సంవత్సరం గడచినా గుంతలకు మట్టికూడా వెయ్యలేకపోయే ఇప్పుడొచ్చే కేంద్రం నిధుల్లో నైనా కామధేను నగర్,నాయి బ్రాహ్మణుల కాలనీ,టీచర్స్ కాలనీ లని పట్టించుకుని రోడ్లు,కాలువలు, కరెంటు స్తంభాలు వేయాలని కాలనీ ప్రజల తరపున మున్సిపల్ కమిషనర్ను బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ గుర్రం సూర్య నారాయణ డిమాండ్ చేశారు.

## రాపాక లో స్మార్ట్ రైస్ కార్డు పంపిణీ కార్యక్రమం



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన క్యూ ఆర్ కోడ్ ఆధారిత స్మార్ట్ రైస్ కార్డులను పొందూరు మండలం రాపాక గ్రామంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, కండాపు శ్రీనివాస రావు ఈ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు కార్డులను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రేషన్ పంపిణీ ఎటువంటి అవకతవకలు జరగకుండా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందన్నారు. ఎక్కడి నుండి లబ్ధిదారులు ఈ కార్డును వినియోగించి రేషన్ పొందవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## దివ్యాంగుల పెన్షన్‌పై కలెక్టర్ భరోసా



**బాపట్ల ఆగస్టు 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** దివ్యాంగుల పెన్షన్ విషయంలో అర్హులు ఎవరూ అధైర్యపడవద్దని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి భరోసా ఇచ్చారు. సోమవారం పీజీఆర్ఎస్ హాలులో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన మాట్లాడుతూ, అర్హతలేని వారు పొందుతున్నారన్న కారణంగా రాష్ట్ర ప్రభుత్వం సర్టిఫికెట్ల పునఃపరిశీలన చేపట్టిందని తెలిపారు. అయితే పింఛన్లను మధ్యలో నిలిపివేయకుండా నిరంతరంగా అందజేస్తామని, పునఃపరిశీలన తేదీలను కేటాయించి ఆ రోజున డాక్టర్ల పరీక్షల ఆధారంగా నిజమైన లబ్ధిదారులకు మాత్రమే పింఛన్లు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయమ్మ, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు ఆర్డీవో గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణంలో వినాయక చవితి పండుగ జరుపుకుందాం...





జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ గారు.
సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు వీరి ఆధ్వర్యంలో

**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 25 ఆదోని** వినాయక చవితి పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. ఆదోని మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో సోమవారం జరిగిన పీస్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ... సమాజంలోని అన్ని వర్గాలు పరస్పర సహకారంతో పండుగను సాఫల్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆగస్టు 27న జరగనున్న వినాయక చవితి పండుగ సందర్భంగా, సంబంధిత అధికారులతో పాటు మత పెద్దలతో జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. ప్రజలు ఒకరినొకరు గౌరవించుకుంటూ పండుగ వేడుకలను జరుపుకోవాలని, ఎటువంటి విఘాతం లేకుండా పోలీసులు అహర్నిశలు కృషి చేస్తారని ఆయన హామీ ఇచ్చారు. సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ ఐఏఎస్ మాట్లాడుతూ... మన సంప్రదాయాలను కాపాడుకుంటూ, సామాజిక సౌహార్దాన్ని పెంపొందించే విధంగా వినాయక చవితి పండుగను జరుపుకోవాలి. ప్రతి ఒక్కరూ చట్టాలు, నియమాలను పాటిస్తూ అధికారులు సూచించిన మార్గదర్శకాల ప్రకారం సహకరించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పీ హుసేన్ పీరా, ఆదోని డి.ఎస్.పి హేమలత, మున్సిపల్ చైర్మన్ లోకేశ్వరి, రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి పండుగను శాంతియుతంగా నిర్వహించుకోండి..

జాయింట్ కలెక్టర్



**రాయచోటి ఆగస్టు 25 ప్రజా జ్యోతి** వినాయక చవితి పండుగ సామాజిక సామరస్యానికి ప్రతీక అని. పండుగ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం ఇవ్వకుండా సంబంధిత అధికారులు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన వినాయక చవితి పండుగను శాంతియుతంగా సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుకునేందుకు అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి లతో కలిసి శాంతియుత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సామాజిక సమగ్రతను ప్రతిబింబించే పండుగ అని, ప్రజలు సామరస్యంతో పాల్గొని సాంప్రదాయబద్ధంగా పండుగను నిర్వహించుకోవాలని సూచించారు. పండుగ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సంబంధిత అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. వినాయక విగ్రహాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జన కార్యక్రమాల్లో పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

# మదనపల్లిలో సందడి చేసిన సినీ నటి ఐశ్వర్య రాజేష్



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 25 ప్రజా జ్యోతి** మదనపల్లిలో వాణిజ్య రంగానికి కొత్త అందాన్ని తీసుకువస్తూ, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో చందన షాపింగ్ మాల్ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ప్రారంభోత్సవంలో ప్రముఖ సినీ నటి ఐశ్వర్య రాజేష్, చిన్నతరహా నటుడు మాస్టర్ రేవంత్ (బుల్లి రాజు) ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నటి వస్తుందనే సమాచారంతో పెద్ద ఎత్తున అభిమానులు, పురప్రజలు మాల్ వద్దకు తరలి వచ్చారు. దీంతో ఒక్కసారిగా మాల్ పరిసరాలు సందడితో మార్మోగిపోయాయి. తాజాగా ప్రారంభమైన ఈ మాల్‌లో ప్రారంభోత్సవ ఆఫర్లతో కొనుగోలుదారులు భారీగానూ తరలి రావడంతో రద్దీ వాతావరణం నెలకొంది. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు పోలీసులు శ్రమించాల్సి వచ్చింది. చందన గ్రూప్ యాజమాన్యం మాట్లాడుతూ, 250 మందికి ఉపాధి అవకాశాలు కల్పించామనీ, అందులో 200 మందికి స్థానికులకే అవకాశమిచ్చామని వెల్లడించింది. అన్ని వర్గాల ప్రజలకు తగ్గట్టుగా కనిష్ఠ స్థాయి నుంచి గరిష్ఠ స్థాయి వరకు నాణ్యమైన వస్త్రాలు, ఆభరణాలు, అవసరమైన వస్తువులు అందుబాటులో ఉంటాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మాల్ ప్రారంభం పట్ల నగరవాసులు సంతోషం వ్యక్తం చేశారు. మదనపల్లి వాణిజ్య రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, షాపింగ్ మాల్‌లు పెరగడం పట్టణ ఖ్యాతి మరింత పెంచుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మదనపల్లి ఇన్చార్జ్ నిస్సార్ అహ్మద్, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, పురప్రజలు, వ్యాపారవేత్తలు, మాల్ యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.


# జిల్లా కేంద్రం రాయచోటిలో జరిగిన రాజంపేట పార్లమెంటరీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ...

**తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన నాయకులకు మరియు కార్యకర్తలకు అధిష్టానం కచ్చితంగా న్యాయం చేస్తుంది**



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 25 ప్రజా జ్యోతి** సోమవారం రోజు పట్టణంలోనే సుధా కళ్యాణమండపంలో జరిగిన రాజంపేట పార్లమెంటరీ విస్తృతస్థాయి సమావేశం లో మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారు మరియు రాష్ట్ర పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న మరియు పార్టీ కోసం కష్టపడిన నాయకులు కార్యకర్తలకు ఎల్లప్పుడూ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. అలాగే పదవులు కూడా పార్టీ కోసం పనిచేసిన వారికే దక్కుతాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో జిల్లా నుండి వచ్చిన టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## ధర్మవరంలో వైసిపి నేత మురళీరాజుని మర్యాద పూర్వకంగా కలిసిన మహిళా విభాగం జిల్లా ఇంచార్జి కర్రా జయ సరిత



**కాకినాడ ఆగస్టు 25 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** కాకినాడ జిల్లా వైసిపి మహిళా విభాగం ఇంచార్జిగా నియమితులైన కర్రా జయ సరిత మండలంలోని ధర్మవరం గ్రామంలో ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్సిపి నేత, నరసాపురం పార్లమెంటు పరిశీలకులు ముదునూరి మురళీ రాజుని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. అలాగే రాష్ట్ర వైసిపి మహిళా విభాగం ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న జయ సరిత కాకినాడ జిల్లా మహిళా విభాగం ఇంచార్జిగా కర్రా జయ సరిత నియామకం కావడంతో ముదునూరి మురళీ రాజు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మురళీ రాజుని మహిళా విభాగం పటిష్టతకు సహాయ సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత ,పశ్చిమ గోదావరి జిల్లా వైసిపి ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు, పశ్చిమ గోదావరి జిల్లా వైసిపి కార్యదర్శి దేవా రాజేష్, వైసిపి సీనియర్ నాయకులు మామిడిశెట్టి చిట్టిబాబు, రామానుజుల చిన్న మధు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు,

కలెక్టర్



**బాపట్ల ఆగస్టు 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో 190 వినతులను స్వీకరించిన ఆయన, కొన్నింటిని తక్షణమే పరిష్కరించి మిగతావి సంబంధిత శాఖలకు పంపారు. అక్రమ నిర్మాణాలను కూల్చాలని, ఎరువుల కొరత లేకుండా చూడాలని, స్వామిత్వ సర్వేను ప్రతిరోజూ సమీక్షిస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. పి4 కార్యక్రమంలో నీడ్ బేస్డ్ సర్వే, తల్లికి వందనం పథకంలో ఈకేవైసీ పూర్తి చేయాలని సూచించారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసిన వైద్యులు, ఏఎన్ఎంలకు ప్రోత్సాహక చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గంగాధర్ గౌడ్, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, ఆర్డీవో గ్లోరియా తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోండి

జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్




**రాయచోటి ఆగస్టు 25 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మాదకద్రవ్యాల జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ మాట్లాడుతూ.. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల నివారణ రవాణాను అరికట్టేందుకు ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 530 ఉన్నత పాఠశాలలో ఇప్పటికీ 430 ఈగల్ క్లబ్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని త్వరితగతిన మిగతా స్కూల్స్ నందు పూర్తిస్థాయిలో ఈగల్ క్లబ్స్ త్వరితగతిన ఏర్పాటు చేసి ప్రతినెల అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డీఈఓ ను ఆదేశించారు.ద

## స్టేట్ గెస్ట్ హౌస్ నందు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారికి ఘన స్వాగతం పలికిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 25 ప్రజా జ్యోతి** రాజంపేట పార్లమెంట్ విస్తృతస్థాయి సమావేశం సందర్భంగా జిల్లా కేంద్రం రాయచోటి కి విచ్చేసిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారికి స్టేట్ గెస్ట్ హౌస్ నందు జిల్లా కలెక్టర్ మరియు ఎస్ పి నియోజకవర్గ ఇన్చార్జిలు టిడిపి నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు

# గోపవరం రజకులకు అన్యాయం చేస్తే సహించం.



**బద్వేల్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి న్యూస్)** వసంత పూరి కృష్ణ వేణి భర్త తిరుపాలు 2012 ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాను రద్దు చేస్తామని బెదిరింపులకు గురి చేస్తున్న గోపవరం మండలం తహసిల్దారు వైఖరి మార్చుకొని రజక కుటుంబాలకు న్యాయం చేయాలని వృత్తిదారుల సంఘం జిల్లా కన్వీనర్ పొంగూరు నాగరాజు పేర్కొన్నారు. సోమవారం నాడు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బాధ్యత కుటుంబాలను పరామర్శించి సదరు స్థలాన్ని పరిశీలించడం జరిగింది. అక్కడ ఆమె గుడిసె వేసుకొని నివాసం ఉండగా ఇటీవల కాలంలో గుడిసి పడిపోయి ఉన్నది అనే ఉద్దేశంతో అధికారులు ఇక్కడ బోర్డు పెట్టడం సరి కాదని ఇబ్బంది పెట్టడం అధికారులకు తగదని ప్రజా సంఘాల నాయకులు అన్నారు. ఈ సందర్భంగా పొంగూరు నాగరాజు మాట్లాడుతూ గోపవరం గ్రామ పంచాయతీ పొలం సర్వేనెంబర్ 290 లో 2012లో ప్లాట్ నెంబర్ 100 ప్రభుత్వం వాళ్లకు ఇంటి పట్టామంజూరు చేయడం జరిగిందన్నారు. సదరు స్థలంలో ఖాళీగా ఉందని చెప్పి రెవెన్యూ డిపార్ట్మెంట్ వాళ్ళు వాళ్లకు చెప్పకుండా మీ పట్టాను రద్దు చేస్తామని బెదిరించడం సమజసం కాదని పేదల పక్షాన పని చేయాల్సిన అధికారులు పేదలకు అండగా ఉండాలని పేదల పట్ల సానుకూలత ఉండాలని ఆయనన్నాడు. కార్యాలయం దగ్గరికి పోయి ప్రజాసంఘాల నాయకులు ఆ విషయమై అడిగితే నిర్లక్ష్య వైఖరి ప్రవర్తిస్తూ సమాధానం చెప్పకుండా ప్రజా సంఘ నాయకులను బెదిరింపులు గురిచేయడం పద్ధతి కాదని సోమవారం గ్రీవెన్స్ ఉన్నప్పటికీ ఇప్పుడే వస్తా అని 11 గంటల నుంచి రెండు గంటల వరకు కార్యాలయానికి రాకుండా సమాధానం దాటవేశాడనిఆయన అన్నాడు. పేదలకు అన్యాయం చేస్తే ఊరుకునేది లేదని అధికారుల పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకునే దానికి ప్రైవేట్ కేసు వేయటానికి కూడా వెనకాడబోమని ఆయన హెచ్చరించాడు. రజకులకు అన్యాయం చేయాలని చూస్తే ప్రజాసంఘాలన్నిటిని కలుపుకొని న్యాయం కోసం పోరాడాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి పడిగే వెంకటరమణ, జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు పెంచలయ్య, రజక వృత్తిదారుల సంఘం నాయకులు పందిటి చెన్నయ్య, గానుగపెంట మల్లికార్జున వంశవృత్తిదారుల సమైక్య బద్వేల్ ఏరియా కార్యదర్శి శివప్రసాద్ జిల్లెల కొండయ్య, డిహెచ్పిఎస్ నాయకులు కిరణ్ బాధితులు వివిధ ప్రజా సంఘాల నాయకులుపాల్గొన్నారు.

# జిల్లాలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి





: డిఏఓ వెంకటేశ్వరరావు
పెనుమదంలో ఎరువుల దుకాణం తనిఖీ
రైతులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదు
జిల్లాలో 401 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉంది

**ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, పోదూరు ఆగస్టు -25:** జిల్లాలో యూరియా నిల్వలు సరిపడా ఉన్నాయని , రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్. వెంకటేశ్వరరావు అన్నారు. పోదూరు మండలం పెనుమదంలో ప్రైవేటు ఎరువుల దుకాణాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 401 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉంది అన్నారు. రైతులు అపోహ పడవద్దు అని చూసించారు. యూరియా కొరత రాకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది అని తెలియజేశారు. రైతులకు ఎరువులను ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని, అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని దుకాణదారులకు హెచ్చరించారు. ఆయన వెంట పాలకొల్లు ఏడిఏ మురళీకృష్ణ మరియు మండల వ్యవసాయ అధికారి విశ్వేశ్వరరావు, ఎస్. కాశీ విశ్వనాథం మరియు రైతులు పాల్గొన్నారు.

# ఉజ్వల భవిష్యత్తు సుదీర్ఘ కాలము సేవలు అందించగల పంచాయితీ కార్యాలయాన్ని అధికార మదంతో కూల్చడం సరికాదు..

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బి.నారాయణమూర్తి..



**పాతపట్నం ఆగస్టు 25, ప్రజా జ్యోతి న్యూస్..** అన్నం పరబ్రహ్మస్వరూపమని మీరు చేయబోతున్న ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఎవ్వరూ కూడా వ్యతిరేకించడం లేదు అని పల్లెల అభివృద్ధికి చిహ్నాలు (గుర్తులు) అయిన. ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఎంతో కాలము సేవలు అందించగల సామర్థ్యం కలిగిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని అన్న క్యాంటీన్ నిర్మాణం పేరుతో అధికార మదంతో కూలగొట్టడం సరికాదు అని అది హేయమైన చర్యని మీరు ప్రజాగ్రహాన్ని ఎదుర్కొనవలసి వస్తుంది అని అది మీ పతనానికి నాంది అని ప్రభుత్వ ఆస్తులు ప్రకృతిని పర్యావరణాన్ని కాపాడాలని పోరాడుతున్న సమాజ సేవకుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మరియు ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు బి నారాయణమూర్తి తీవ్రస్థాయిలో హెచ్చరించారు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైన పాతపట్నంలో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న గ్రామ పంచాయతీ కార్యాలయానికి సమీపంలోనే ఉన్న ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థల పిల్లలతోనూబీ ప్రభుత్వ ప్రైవేటు బస్సు లు మరియు ఆటోలు అదేవిధంగా వాటిలో ప్రయాణం సాగిస్తున్న ప్రయాణికులతో పాటు వివిధ రకాలు అయిన వాహన దారులు తమ వ్యక్తిగత అవసరాల కోసం అను నిత్యం తిరిగే ప్రజలతోనూ అత్యంత రద్దీగా ఉండే ప్రాంతంలో ఈ అన్నా క్యాంటీన్ ను పెట్టడం వలన భోజనాల కోసం వచ్చే వారితో మరింత రద్దీ ఏర్ప డే అవకాశం ఉన్నందున అక్కడ జరగరానిది జరిగితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తూ శాసనసభ్యుడు మామిడి గోవిందరావు బాధ్యత వహించవలసి వస్తుందని అన్నారు అన్నా క్యాంటీన్ స్థాపనే మీ ధ్యేయం అయితే అన్ని హంగులతో ఉన్న మీ అధికారిక కార్యాలయంలో ఎందుకు పెట్టలేదు అని ప్రశ్నిస్తూ? ఒకసారి పునరాలోచన చెయ్యాలని అన్నారు పాతపట్నం పంచాయితీని అభివృద్ధి చేసిన ఘనత మా దే అని చెప్పుకుంటున్న సర్పంచ్ పంచాయతీ కార్యాల యాన్ని కూలుస్తున్నప్పుడు ఎక్కడ ఉన్నారు? ఏమి చేస్తున్నారు? అని ప్రశ్నిస్తూ ప్రజలకు మీరు సమాధానం చెప్పవలసి వస్తుంది అన్నారు పంచాయతీ ఆస్తులను కాపాడవలసిన పూర్తి అధికారాలు బాధ్యతలు ఉన్న పంచాయితీ ఎగ్జిక్యూటివ్ అధికారి వారు పంచాయతీ కార్యాలయాన్ని ఈ విధంగా అన్నా క్యాంటీన్ నిర్మాణానికి దారా దత్తం చేయడం వారి బాధ్యతారాహిత్యానికి అధికార దుర్వినియోగానికి ఒక ఉదాహరణగా భావించవలసి వస్తుందని దానికి వారు భారీ మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని అన్నారు.నూతనంగా భవన నిర్మాణాలు చేపట్టే దమ్ము ధైర్యం అధికారం మీకు లేకపోతే ఉన్న భవనాలను కూల్చే అధికారం మీకు ఎవరు ఇచ్చారని ప్రశ్నిస్తూ ఉన్నాను ఒక్క అవకాశం ఇస్తే ఈ పాతపట్నం నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తాను అన్న శాసనసభ్యులు మామిడి గోవిందరావు అధికారాన్ని అడ్డం పెట్టుకొని చేస్తున్న ఈ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు గమనిస్తూ ఉన్నారని ఆరోజున వారి విజయానికి సహకరించిన కూటమి నాయకులుకూడా వీటికి బాధ్యత వహించవలసి వస్తుంది అని అన్నారు ప్రస్తుతం మీరు అనుభవిస్తున్న ఈ అధికారం మీకు వంశపారంపర్యంగా వచ్చిన రాజ్యాధికారం కాదని ఇదేమి శాశ్వతం కాదని ప్రజాస్వామ్య బద్ధంగా వచ్చిన ఈ అధికారాన్ని ప్రజల కోసమే వినియోగించాలని లేదా మీ పతనం తప్పదని హెచ్చరిస్తూ పూర్తిస్థాయిలో పంచాయతీ కార్యాలయాన్ని పునర్నిర్మానం చేసి ప్రజలకు ఇవ్వాలని లేదా జరగబోయే పరిణామాలకు మీరే బాధ్యత వహించవలసి వస్తుందని బి.నారాయణమూర్తి హెచ్చరించారు.

## అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్ష పదవి ఎన్నిక కోసం విచ్చేసిన త్రిసభ్య కమిటీ వారికీ స్వాగతం పలికిన రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు




**అన్నమయ్య జిల్లా ఆగస్టు 25 ప్రజా జ్యోతి** సోమవారం రోజు రాయచోటి పట్టణంలో సుధా కల్యాణ మండపంలో అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు మరియు కార్యదర్శుల ఎన్నిక కోసం వచ్చిన త్రిసభ్య కమిటీ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి గారు,అప్కాబ్ చైర్మన్ గన్ని రామాంజనేయులు గారు,కర్నూల్ చైర్మన్నాగేశ్వరావు యాదవ్ గారు పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం కార్యక్రమానికి విచ్చేసిన సందర్భంగా స్వాగతం పలికిన రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు గారు.

## మూలపాలెం సమస్యపై అధికారులకు విజ్ఞప్తి చేసిన కోన రఘుపతి



**బాపట్ల ఆగస్టు 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** మూలపాలెం గ్రామంలో 500 ఎస్సీ కుటుంబాలు నివసిస్తున్నా, సమీప కాలనీలను గ్రామంలో కలపడం వల్ల ప్రత్యేక నిధులు ఆగిపోయే పరిస్థితి ఏర్పడుతోందని సర్పంచ్ బొలిమేర అనిల్ కుమార్ కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో గ్రామస్తులు కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలను వివరించారు.దూరంగా ఉన్న గాద వెంకటరెడ్డి కాలనీ, ఉప్పరపాలెం సమీపంలోని ఎన్టీఆర్ నగర్‌ను మూలపాలెంలో కలపడం తగదని, ఆ కాలనీలకు ఇప్పటికే పురపాలక పరిధిలో వసతులు ఉన్నాయని గ్రామస్థులు పేర్కొన్నారు. వీటిని మూలపాలెంలో కలిపితే ఎస్సీ గ్రామ హెూదా కోల్పోయి, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు నిలిచిపోతాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు.గ్రామానికి అండగా నిలుస్తున్నానని, అభివృద్ధి నిధులు ఆగకుండా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నానని వైఎస్సార్‌సిపి సీనియర్ నేత కోన రఘుపతి స్పష్టం చేశారు.

## పాఠశాల అక్రమాలపై డీఈఓ నిర్లక్ష్యం.. ఉన్నతాధికారులపై చర్యలకు డిమాండ్





**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 25:** కర్నూలు జిల్లా దిన్నెదేవరపాడులోని ప్రగతి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూల్ యాజమాన్యంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. కాలం చెల్లిన ప్రభుత్వ ఉచిత పుస్తకాలను విద్యార్థులకు అక్రమంగా అంటగట్టి రూ. 7,800 వసూలు చేశారని ఒక విద్యార్థి తండ్రి ఆరోపించారు. ఈ విషయంలో కర్నూలు జిల్లా డీఈఓ నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం ఉచితంగా అందించే పుస్తకాలను సేకరించి, వాటిని విద్యార్థులకు అమ్ముకోవడం ఒక తీవ్రమైన నేరమని, ఈ అక్రమానికి పాల్పడిన స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గత ఐదు వారాలుగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని ఆరోపించారు. ఈ ఘటనలో స్కూల్ యాజమాన్యానికి డీఈఓ సహకరిస్తున్నారని, అందుకే ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. వేదాంత్ అనే ఆరో తరగతి విద్యార్థి నుంచి రూ. 4,200, నిశాంత్ అనే మూడో తరగతి విద్యార్థి నుంచి రూ. 3,600 అక్రమంగా వసూలు చేశారని, దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులను మోసం చేస్తున్న ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, విచారణలో నిర్లక్ష్యం వహించి వారికి సహకరిస్తున్న డీఈఓపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ సమస్యపై కలెక్టర్ తక్షణమే దృష్టి సారించి న్యాయం చేయాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## జర్నలిస్టుల వెల్ఫేర్ భవనానికి స్థల మంజూరు పత్రం ఇవ్వాలని కలెక్టర్‌ను కోరిన సంఘం



**బాపట్ల ఆగస్టు 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి కి అర్జీ సమర్పించారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంగం ప్రెసిడెంట్ పొద్దుకూరి ధనరాజ్ మాట్లాడుతూ సంక్షేమం కోసం 2019లో రిజిస్టర్ అయిన బాపట్ల జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తోందని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో బాపట్ల బైపాస్ రోడ్డుకు సమీపంలో ఉన్న జగనన్న కాలనీలోని కమ్యూనిటీ స్థలంలో 5 సెంట్ల భూమి జర్నలిస్టుల వెల్ఫేర్ భవనం నిర్మాణానికి కేటాయించారని, అక్కడే ప్రస్తుత ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, మాజీ ఎమ్మెల్సీ, బీజేపీ నాయకులు అన్నం సతీష్ ప్రభాకర్ తదితర ప్రముఖుల సమక్షంలో శంఖుస్థాపన కూడా నిర్వహించామని గుర్తుచేశారు.అయితే అనంతరం ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పాటు నిధుల మంజూరు నిలిచిపోవడం వల్ల నిర్మాణం ముందుకు సాగలేదని తెలిపారు. ఇప్పుడు బాపట్ల జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున మళ్లీ కలెక్టర్ కి అర్జీ సమర్పించి, ఆ స్థలానికి సంబంధించి మంజూరు పత్రం అందజేయాలని కలెక్టర్ ని పోరాటం జరిగిందని ప్రెసిడెంట్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి జి. రాఘవేంద్రరావు,సురేష్, మీద శ్రీనివాసరావు,పుప్పాల శ్రీనివాసరావు, కరీం, మార్పు ఆనంద్ ఉమామహేశ్వరరావు, నారాయణ, దీపక్, బాబు, తదితరులు పాల్గొన్నారు.


# పోలవరం పై ప్రస్తావించేందుకు వైకాపా నాయకులకు సిగ్గుండాలి:

### మంత్రి నిమ్మల

### అబద్దాలు, అసత్యాలు మాట్లాడడంలో అంబటికి ఆస్కార్ ఇవ్వొచ్చు

### అంబటి రాంబాబు వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండించిన మంత్రి రామానాయుడు

**ప్రజాజ్యోతి (స్టాఫ్ రిపోర్టర్), న్యూస్ , పాలకొల్లు, ఆగస్టు 25** : పోలవరం ప్రాజెక్టు పై ప్రస్తావించేందుకు వైసీపీ నాయకులకు సిగ్గుండాలని, అబద్దాలు, అసత్యలో మాట్లాడడంలో మాజీ మంత్రి అంబటి రాంబాబుది అందె వేసిన చెయ్యి అని ఈ విషయంలో ఆయనకు ఆస్కార్ అవార్డు ఇవ్వొచ్చునని రాష్ట్ర జలవనుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో ఆయన మీడియాతో మాట్లాడారు పోలవరం ఎప్పుడు పూర్తవుతుందో,. అసలు పూర్తవుతుందో లేదో తనకే తెలియదని చేతులెత్తేసిన అంబటి రాంబాబు పోలవరం పై చర్చకు సిద్ధమంటూ ముఖ్యమంత్రి చంద్రబాబుకి సవాలు విసరడం అంటే సింహం ముందు చిట్టెలుక చిందులు వేయడం లా ఉందిన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ శాఖకు మంత్రిగా రెండో కృష్ణుడుగా వచ్చిన అంబటికి... అతని పదవీకాలం రెండేళ్ల పోలవరం ప్రాజెక్టు గురించి అర్థం చేసుకోవడానికే సరిపోలేదన్నారు. అందువల్లనే.. ఈ ప్రాజెక్టు ఎప్పటికీ పూర్తవుతుందో, పూర్తవుతుందో లేదో కూడా తెలియడం లేదని అంబటితోపాటు, వాళ్ల పార్టీ అధినేత, అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డి చేతులెత్తేసిన సంగతి వాళ్లు మర్చిపోయినా రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదన్నారు.అవగాహన లేని అంబటి పోలవరం పై చర్చకు సిద్ధమంటూ సవాలు విసరటం సిగ్గుచేటన్నారు. అన్నీ తెలిసిన వాళ్ళతో చర్చించవచ్చు.. అసలు ఏమీ తెలియని వాళ్ళతో చెప్పి ఒప్పించవచ్చు.. అటు ఇటు కాని వాళ్ళతో ఏం చర్చిస్తాం.. ఏం మాట్లాడతాం.. ముఖ్యమంత్రి దాకా ఎందుకు? పోలవరంపై...మా పార్టీ దిగువ శ్రేణి నాయకులకు ఉన్న పరిజ్ఞానం కూడా అంబటికి లేదని స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి 2014 -19 మధ్య అధికారంలో ఉన్న తెలుగుదేశం ప్రభుత్వం ప్రాణాలు ఒడ్డి పని చేసిందని.. ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అందువల్లనే ఆ ఐదేళ్ల కాలంలో ప్రాజెక్టు పనులు 72శాతం పూర్తయ్యాయన్నారు. దురదృష్టం కొద్దీ 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన దిక్కుమాలిన వైకాపా ప్రభుత్వం జాతి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టులో జీవం తీసేసిందని. రివర్స్ టెండరింగ్ పేరిట.. కాంట్రాక్ట్ ఏజెన్సీల తో పాటు, సాంకేతిక నిపుణులను, సిబ్బందిని కూడా మార్చేసి శాడిజం ప్రదర్శించిందనరు. 18 నెలలు కాలయాపన చేసి దయాఫ్రం వాల్ కొట్టుకుపోవడానికి కారణభూతమైందని, లిలి ఇప్పుడు ఆ దయాఫ్రమ్ వాల్ కట్టడానికి 900కోట్లు ఖర్చు అవుతుందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు వైకాపా చేసిన పాపాలలో ఇది ఒక ఉదాహరణ మాత్రమేనన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే ప్రాజెక్టు నిర్మాణ, సాంకేతిక విభాగాలు అన్నింటిని నిర్లక్ష్యానికి గురిచేసి నిర్వీర్యం చేసేసిందన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రగతిని పాతికేళ్లపాటు వెనక్కి నెట్టేసిందని, 2019లో కూడా తెదేపా ప్రభుత్వం కొనసాగి ఉంటే పోలవరం ప్రాజెక్టు పూర్తి అవడమే కాక 50 వేల కోట్ల రూపాయలు విలువచేసే పంటలు పండేవి.. రాష్ట్రం సస్యశ్యామలమై ఉండేదన్నారు. ఇలా జరగకుండా ఉండడానికి దుర్మార్గ, కక్ష సాధింపు వైకాపా ప్రభుత్వమే కారణమన్నారు. 14 నెలల కూటమి ప్రభుత్వ పనితీరు గురించి మాట్లాడే నైతికత వైకాపా పార్టీకి, ఆ పార్టీ నేతలకు లేదన్నారు. ఇచ్చిన హామీలు మొదటి ఏడాదే 80 శాతం



పైగా నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. వైకాపాకు భవిష్యత్తు లేదు, ఆ పార్టీ త్వరలో కనుమరుగు కాబోతోంది అని ప్రజలకు అర్థం అయిపోయిందన్నారు. ఈ కారణంగానే ఉనికిని కాపాడుకోవడానికి వైకాపా అడ్డదారులు తొక్కుతోందని, ప్రజల మనసు గెలవాలన్న రాజమార్గాన్ని వీడి విష ప్రచారం తోనూ, అబద్దాలతోనూ, హింసను ప్రేరేపించడంతోను, సమాజంలో అశాంతిని అలజడిని రేకెత్తించడం ద్వారానో అందలమెక్కాలని చూస్తోందన్నారు.

# దివ్యాంగుల పెన్షన్లపై ఆందోళన వద్దు వైఎస్సార్‌సిపి అండగా ఉంటుంది

**బాపట్ల ఆగస్టు 25 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** దివ్యాంగుల పెన్షన్ల నిలుపుదలపై ఎవరు కూడా ఆందోళన చెందనవసరం లేదని, అర్హులందరికీ న్యాయం జరిగే వరకు వైఎస్సార్‌సిపి బలంగా పోరాడుతుందని బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోన రఘుపతి తెలిపారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, దివ్యాంగుల పెన్షన్లు పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్‌కు అర్జీ అందజేశారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి, ఈ నెల పెన్షన్లు యథావిధిగా పంపిణీ చేస్తామని, తిరిగి వెరిఫికేషన్ ప్రక్రియను ప్రారంభించి అర్హులైన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వంచించబోమని హామీ ఇచ్చారని కోన రఘుపతి తెలిపారు. తరువాత జరిగిన పత్రికా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా లక్ష మందికి పైగా దివ్యాంగులకు నోటీసులు పంపడం వల్ల గందరగోళం నెలకొన్నదని, పుట్టుకతోనే వికలాంగులైనవారికీ నోటీసులు ఇవ్వడం దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెన్షన్ తప్ప మరే ఆధారం లేని వారి పరిస్థితి చూడగానే కలచివేస్తోందని పేర్కొన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ దివ్యాంగుల పక్షాన నిలబడిందని, కులమతాలు, రాజకీయాలు పక్కన పెట్టి సర్టిఫికెట్లు ఇచ్చిన ప్రభుత్వ అధికారులపై ఇప్పుడు వ్యంగ్యంగా ఆరోపణలు చేయడం సరైంది కాదని విమర్శించారు. ప్రభుత్వమే శాతం తగ్గించి, ఇప్పుడు అర్హులను గందరగోళంలోకి నెడుతున్నారు. ఇది అన్యాయం అని కోన తీవ్రంగా విమర్శించారు.అలాగే, ఇటీవల బాపట్లలో దివ్యాంగుల సంఘం నేత సెల్‌టవర్‌పైకి ఎక్కి నిరసన వ్యక్తం చేసిన సందర్భంలో, వైఎస్సార్‌సిపి నాయకులు అతన్ని కాపాడారని, అయితే వారిపై తప్పుడు కేసులు నమోదు చేయడం దుర్మార్గమని, ఆ కేసులను వెంటనే రద్దు చేయాలని



కలెక్టర్‌ను కోరినట్లు రఘుపతి వివరించారు.జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని వైఎస్సార్‌సిపి ఎప్పటికీ దివ్యాంగులకు అండగా ఉంటుంది. ఒక్క అర్హుడికి కూడా అన్యాయం జరిగితే కచ్చితంగా మేము తగిన పోరాటం చేస్తాం అని ఆయన ధృవీకరించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి పట్టణ యువజన నాయకుడు సిహెచ్ చెంచయ్య అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు ఎం ఏడు కొండల్ రెడ్డి , జోగి రాజా మండల నాయకులు, ఎస్సీ, బీసీ సెల్ ప్రతినిధులు, వికలాంగుల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువులను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

### సిపిఎం ఆధ్వర్యంలో మంథని ఫ్యాక్స్ కార్యాలయం ముందు ధర్నా

**మంథని** : సకాలంలో రైతులకు ఎరువులను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ విమర్శించారు. సోమవారం మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ రైతులకు ఎరువుల సరఫరా విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నాయని,కానీ క్షేత్రస్థాయిలో రైతాంగానికి ఎరువులు అందడం లేదని విమర్శించారు. రైతు సహకార సంఘంలో యూరియా అందుబాటులో ఉన్నదని యూరియా కొరత లేదని రాష్ట్రంలో మంత్రులు, అధికార పార్టీ నాయకులు, అధికారులు పత్రికలలో ప్రకటనలు ఇస్తూ సోషల్ మీడియాలో పోస్టులు



పెడుతున్నారని కానీ ఈరోజు మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఒక్క యూరియా బస్తా లేదని ఆరోపించారు.రైతులు వ్యవసాయ పనులు వదులుకొని ఉదయం నుండి సహకార సంఘాల చుట్టూ తిరుగుతూ పడిగాపులు కాస్తున్నారని అన్నారు. కోరమండల్ మరియు ఇతర ఫెర్టిలైజర్ షాపు యజమానులు ఇతర ఎరువుల బస్తాలు కొనుగోలు చేస్తేనే యూరియా బస్తాలు ఇస్తామని షరతులు పెడుతున్నారని ఇతర పెస్టిసైడ్ మందులను అంటగడుతున్నారని ఆరోపించారు. అధికారులు ఫెర్టిలైజర్ షాప్ యజమానులు కుమ్మక్కై రైతుల నోట్ల మట్టి కొడుతున్నారని అన్నారు. రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని ఇప్పటికైనా అధికార యంత్రాంగం దృష్టిసారించి రైతాంగానికి యూరియా అందించాలని లేనిపక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఆర్ల సందీప్, గొర్రెంకల సురేష్ రైతులు పాల్గొన్నారు.

## ఎరువుల షాపులను తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు



**గోపవరం ఆగస్టు 25( ప్రజా జ్యోతి న్యూస్)** ఈరోజు గోపవరం మరియు బద్వేల్ మండల ఎరువుల దుకాణాలను అకస్మాత్తుగా తనిఖీ లు చేస్తున్న విజిలెన్స్ అధికారులు .ప్రతి షాపులో ఉన్న సేల్స్ బోర్డులు మరియు స్టాక్ రిజిస్టర్, స్టాక్ ను పరిశీలించారు అలాగే, విజిలెన్స్ అధికారి మాట్లాడుతూ ప్రతి దుకాణ యజమానులకు ఇపుడే హెచ్చరిస్తున్నాం. దుకాణదారుడు ఎవరైనా నిర్ణయించిన ధర కంటే ఎక్కువ ఒక్క రూపాయి అమ్మిన మీ దుకాణాలు సీజ్ చేయబడతాయి అని చెప్పడం జరుగుతుంది. యూరియా కొరత ఎందుకు వస్తుందో మీ ద్వారానే తెలుసుకుంటాం .ఇప్పటి నుండి ప్రతి రోజు తనిఖీలు కచ్చితంగా జరుగుతుంటాయి గుర్తు పెట్టుకొని జాగ్రత్తగా వ్యాపారాలు చేసుకోవాలి. లేదంటే షాప్ లు మూసుకోవాలి . మీకు ఇంతకంటే ఏమి చెప్పలేం అని. హెచ్చరిక చేసారు ఈ కార్యక్రమం లో పాల్గొన్న బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప .సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటసుబ్బయ్య, మండల వ్యవసాయ అధికారి విజయరావు, బద్వేల్ మండల వ్యవసాయ అధికారి అరుణ, వ్యవసాయ విస్తరణ అధికారి ఓబయ్య, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాపట్లలో టిడిపి పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం






**బాపట్ల ఆగస్టు 25 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బాపట్ల టిడిపి కార్యాలయంలో పార్లమెంట్ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రవర్మ మాట్లాడుతూ,పార్టీ కోసం క్రమశిక్షణతో పనిచేసే ప్రతి కార్యకర్తను అధిష్టానం గుర్తించి, కమిటీల్లో కీలక బాధ్యతలు అప్పగిస్తుందని తెలిపారు. 2024 ఎన్నికల్లో కార్యకర్తల కృషితోనే కూటమి విజయం సాధించిందని, ఇప్పుడు ప్రతి కార్యకర్తను మరింత బలోపేతం చేయాలని సూచించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా శ్రమించాలని పిలుపునిచ్చారు. అలాగే సినీ నటుడు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 50 ఏళ్ల సినీ ప్రస్థానానికి గుర్తింపుగా వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ యూకేలో చోటు సంపాదించినందుకు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్, బాపట్ల టిడిపి పార్లమెంట్ అధ్యక్షుడు సలగల రాజశేఖర్, పరిశీలకులు బొంతు శివసాంబిరెడ్డి, శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ఇతర నేతలు పాల్గొన్నారు.

## పందిరిని తొలగించే యత్నంలో విద్యుత్ షాక్ ఒకరు మృతి

**సికింద్రాబాద్ :** శుభకార్యం కోసం వేసిన పందిరిని తొలగిస్తున్న క్రమంలో విద్యుతఘాతానికి గురై ఒక వ్యక్తి మృతి చెందిన ఘటన తిరుమలగిరి పిఎస్ పరిధిలోని సరస్వతి నగర్ లో చోటుచేసుకుంది. విద్యుత్ షాక్ తో ఒక వ్యక్తి మృతి చెందగా..మరో ముగ్గురికి గాయాలయ్యాయి. విద్యుతఘాదానికి గురైన వీడియోలు సీసీ కెమెరాలు నమోదయ్యాయి.రిసాలా బజారుకు చెందిన విజయ్ విష్ణు లక్కీ అనే ముగ్గురు వ్యక్తులు దీపక్ అనే వ్యక్తి వద్ద జీవనోపాధి కోసం టెంట్ హౌస్ వద్ద విధులు నిర్వహిస్తున్నారు. సరస్వతి నగర్ లో శుభకార్యం నిమిత్తం వేసిన టెంట్ తీస్తున్న క్రమంలో విద్యుతఘాతంతో విజయ్ అనే వ్యక్తి మృతి చెందగా..లక్కీ,విష్ణులకు గాయాలు అయ్యాయి. టెంట్ హౌస్ యజమాని దీపక్ ఆదేశాల మేరకు నిచ్చెన వేసుకుని టెంట్ తొలగిస్తున్న క్రమంలో టెంట్ హౌస్ ఇనుప రాడ్ కు విద్యుత్ తీగలు తగలడంతో ఒక్కసారిగా విద్యుతఘాతం జరిగింది. నిచ్చెన పైన ఉన్న విజయ్ కి తీవ్రగాయాలు కాగా నిచ్చెన పట్టుకొని ఉన్న విష్ణు,లక్కీలకు గాయాలు కావడంతో స్థానికులు వెంటనే అంబులెన్స్ సమాచారం అందించారు. హుటాహుటిన వారిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ విజయం మృతి చెందాడు. కేసు నమోదు చేసుకున్న తిరుమలగిరి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com